


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 242 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ ఆదివారం 29 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# మొదట ఓవైసీ ఇళ్లను కూల్చి చిత్తశుద్ధిని నిరూపించుకోండి

-దమ్ముంటే నా ఇల్లు కూల్చు అంటే వెనక్కి తగ్గిన రేవంత్ రెడ్డి
-హైడ్రా కూల్చివేతలతో పేదలు నడి రోడ్డుపై పడుతున్నరు
-తిరుపతి లడ్డూ ప్రసాదంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి
-ఉస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేసి ప్రజలకు త్రాగిస్తా అని చెప్పి ఫామ్ హౌజ్ లో పడుకుండు
-మూసి ప్రక్షనాళల మాట 30 ఎండ్లుగా వింటున్న
- ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మూసి ప్రక్షనాళల మాం్రతం పూర్తి కావడంలేదు
- కోట్ల రూపాయలు వృధా చేయడమే తప్పు ఒరేగబెట్టిందేమి లేదు
-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**అక్షర విజేత రాజేంద్రనగర్** మొదట ఓవైసీ ఇళ్లను కూల్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

మూసి ప్రక్షనాలను చెపడతామని చెపుతున్న మాటలు 30 ఎండ్లుగా వింటున్నా, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మూసి ప్రక్షనాళల మాం్రతం పూర్తి కావడంలేదని కోట్ల రూపాయలు వృధా చేయడమే తప్పు ఒరేగబెట్టిందేమి లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.గతంలో పదేళ్ళు రాష్ట్రాన్ని ఏలిన గులాబీ బాస్ ఉస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేసి ప్రజలకు త్రాగిస్తా అని చెప్పి ఫామ్ హౌజ్ లో పడుకుండని ఎద్దేవ చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో స్థానిక వాస్తవ్యులైన గోకరి అర్జున్ గౌడ్ తన తండ్రి జ్ఞాపకార్థంగా సుమారు కోటి 50 లక్షల రూపాయలు వెచ్చించి 10 తరగతి గదులను నిర్మించి ఇచ్చారు.ఈ సందర్భంగా తరగతి గధుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం మీడియాతో బండి మాట్లాడారు... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ చేయడానికి, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడానికి, ప్రభుత్వ ఉద్యోగులకు డిఏలు చెల్లించడానికి ప్రమోషన్లు ఇవ్వడానికి, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడానికి డబ్బులు లేవు కానీ,రూ.లక్షన్నర కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.హైడ్రాను తీసుకువచ్చి కేవలం హిందువుల ఇళ్లనే కూల్చుతున్నారని ద్వజమేత్తారు.హైడ్రా కూల్చివేతలకు బీజేపీ వ్యతిరేకం కాదని,ప్లాట్లు అమ్మిన రియల్



ఎస్టేట్ వ్యాపారులు బాగానే ఉన్నారు కానీ అక్కడ ఇల్లు కట్టుకున్న పేదవారు మాత్రం కూల్చివేతలతో రోడ్డున పడుతున్నారన్నారు. మలక్ పేట్ నుండి రేస్ కోర్స్ మూసారం భాగ్ వరకు మూసిని ఆక్రమించి పెద్ద మొత్తంలో అక్రమ నిర్మాణాలు జరిగాయని వాటిని కూల్చాలన్నారు.ఓవైసీ నా బిల్డింగ్ కులుస్తావా దమ్ముంటే నా బిల్డింగ్ కూల్చు అని సవాలు విసిరితే వెనక్కి తగ్గడం సిగ్గుచేటన్నారు.దమ్ము ధైర్యం ఉంటే చేరులో కట్టిన ఓవైసీ భవనాలను కూల్చాలని బండి సవాలు విసిరారు.పేదల బతుకులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుకుంటుందని అన్నారు.గులాబీ బాస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు



మింగెస్తే,ఇప్పుడు రేవంత్ రెడ్డి లక్షన్నర కోట్లతో మూసీ ప్రక్షాళన అంటున్నాడని ఆరోపించారు.జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ రూ.లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెస్తారన్నారు.గత ప్రభుత్వం రూ.ఐదు లక్షల కోట్లు అప్పు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.పది లక్షల కోట్లు అప్పుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని మరో శ్రీలంకగా మార్చేందుకు పునుకుందాన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.నిజమైన హిందువులంటే దళితులే అని పేర్కొన్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి తిరుమలకు వెళ్తే డిక్లరేషన్ ఇవ్వకపోవడానికి ఇబ్బంది ఏంటన్నారు. పేదలు పైసా పైసా కూడా పెట్టుకుని నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం ఆపేసి మూసిలో నిర్మించిన ఓవైసీ ఇళ్లను వారి కుటుంబాల ఇళ్ళను కూల్చాలని బండి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యా భారతి దక్షిణ మధ్య సంఘటన మంత్రి లింగం సుధాకర్ రెడ్డి,పాఠశాల అధ్యక్షులు గోకరి అర్జున్ గౌడ్,కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భరత్ భరత్ సింగ్ 117 భారత జనత పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు

-భారత స్వతంత్ర యోధుడు భరత్ సింగ్ ఆశలను కొనసాగిద్దాం



**అక్షర విజేత, తాండూర్** తాంద్ర పట్టణంలోని పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి. పట్టణ అధ్యక్షులు నగరం మల్లేశం మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ పంజాబ్ రాష్ట్రంలోని జన్మించారు. చదువుతున్న రోజుల్లో జులియన్‌వాలాబాగ్ దంతాన్ని చూసి దేశ స్వతంత్ర రక్షణకు అలుపెరుగని దేశానికి స్వతంత్రం రావడం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేక రకాల ఉద్యమాలు నిర్వహించి. యువత పాత్ర ఉండాలని.

ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు.భగత్‌సింగ్ స్ఫూర్తితో మన యువత మనం ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ ,పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, కందనెల్లి సంగమేశ్వర్, కార్యదర్శి బిచప్ప, బూత్ అధ్యక్షులు వడ్డే సాయిలు, పాల్గొనడం జరిగింది.

## మూసీ నది ప్రక్షాళన.. ఎంజీబీఎస్ మెట్రోస్టేషన్‌పై దాన కిశోర్ కీలక వ్యాఖ్యలు



**అక్షరవిజేత హైదరాబాద్ :** మూసీ నది ప్రక్షాళన కోసం ఆ నది పరివాహక ప్రాంతంలో ఉన్న నివాసితులను వేరే ప్రాంతాలకు తరలిస్తున్న సంగతి తెలిసిందే. అయితే మూసీ నదిలో ఉన్న ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిశోర్ కీలక సమాధానం ఇచ్చారు. ఎంజీబీఎస్ వద్ద మూసీలోనే మెట్రో రైలు స్టేషన్ నిర్మించారు. దాని పరిస్థితి ఏంటని దాన కిశోర్‌ను మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. దాన కిశోర్ స్పందిస్తూ.. మూసీలో ఉన్న ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ గురించి కూడా చర్చించి తగిన రీతిలో స్పందిస్తాం. ఈ మెట్రో స్టేషన్‌పై ఎన్జీవోలు కూడా మమ్మల్ని అడిగారు. అది కొంచెం సిరీయస్ అంశం. ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు దాన కిశోర్. ప్రయివేటుకు సంబంధించిన అక్రమణలను తొలగిస్తున్నారు కదా.. మరి గవర్నమెంట్ ఆస్తుల విషయంలో గవర్నమెంట్ ఎలా రియా క్ట్ కాబోతుందన్న ప్రశ్నకు.. పై స్థాయిలో చర్చలు జరు గుతున్నాయి. ఎన్జీవోలు కూడా అదే అడిగారు. దీనిపై తప్ప కుండా సరైన సమయంలో స్పందిస్తాం అని దాన కిశోర్ బదులిచ్చారు.

## ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉంది : ఏవీ రంగనాథ్

**అక్షరవిజేత హైదరాబాద్ :** ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. హైడ్రా అంటే భరోసా, బాధ్యత.. దీనిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయొద్దని ఆయన సూచించారు. మూసీ, హైడ్రాపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఏవీ రంగనాథ్ మాట్లాడారు.

కొన్ని కట్టడాలను కూల్చితే హైడ్రా బాగా పని చేస్తుందని కితాబిచ్చారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే సీఎం హైడ్రాను తీసుకొచ్చారు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను అసలు కూల్చలేదు. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలను కూల్చేశాం. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయలేదు. అక్రమ కట్టడాలను మాత్రమే కూల్చివేశాం అని రంగనాథ్ పేర్కొన్నారు.

అమీన్‌పూర్‌లో ప్రభుత్వం భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో గతంలో ఓ హాస్పిటల్‌ను కూల్చినా మళ్లీ నిర్మించారు. అమీన్‌పూర్‌లో హాస్పిటల్‌ను కూల్చేశారని ప్రచారం చేస్తున్నారు. అమీన్‌పూర్‌లో కూల్చిన ఆస్పత్రిలో రోగులెవరూ లేరు.. వీడియో రికార్డు కూడా చేశాం అని పేర్కొన్నారు.

హైడ్రా మీద భయంతో బుచ్చమ్మ అనే వృద్ధురాలు



ఆత్మహత్య చేసుకుంది. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసి చాలా బాధపడ్డాను. బుచ్చమ్మను కొందరు భయపెట్టారు. హైడ్రా అంటే భరోసా, బాధ్యత.. దీనిని బూచిగా చూపించొద్దు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇప్పుడు కాకపోతే, ఇంకెప్పుడు చెరువులు, నాళాలను కాపాడుకోలేం అని రంగనాథ్ తెలిపారు.

పరిశుభ్రమైన వాతావరణం అనేది రాజ్యాంగంలో భాగం. పరిశుభ్రమైన వాతావరణం జీవించే హక్కులో భాగం. ప్రభుత్వ ఆస్తులను రక్షించాలని రాజ్యాంగంలో పేర్కొన్నారు. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. అసదుద్దీన్ ఓవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతుందనే వాటిపై చర్యలు తీసుకోలేదు. అక్రమ కట్టడాలపై వెనుక పెద్దవాళ్లు ఉన్నారని రంగనాథ్ పేర్కొన్నారు.

# న్యూ గవర్నమెంట్ హై స్కూల్ ను సందర్శించిన బి ఆర్ ఎస్ వి నాయకులు



అక్షర విజేత సిద్దిపేట శనివారం రోజు సిద్దిపేట పట్టణం లోని వేములవాడ కమాన్ దగ్గర ఉన్న న్యూ గవర్నమెంట్ హై స్కూల్ ని.బి ఆర్.ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకటి నవీన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు మహిపాల్ గౌడ్, అర్బన్ మండల అధ్యక్షుడు కోడెల నరేష్ యాదవ్, రూరల్ మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భాను,రూలర్ మండల ప్రధాన కార్యదర్శి పిట్ల రాకేష్, చిన్నకోదూరు మండల ప్రధాన కార్యదర్శి,పడిగే లింగం చిన్నకోదూరు మండల ఉపాధ్యక్షుడు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి పట్టణ బి ఆర్ ఎస్ వి.నాయకులు భార్గబ్ గౌడ్,లతో కలిసి సందర్శించినారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులను అడిగి వారి సమస్యలు తెలుకోగా నాణ్యతగా లేదని, ఉడకని అన్నం, నీళ్ల లాంటి కూరలు, వాసన వస్తున్న కూరలతో విద్యార్థులు భోజనం చేస్తున్నారని వాపోయారు.పాఠశాల ప్రిన్సిపాల్ ని అడగగా వారు పొరపాటు జరిగింది అని సరియైన సమాధానం ఇవ్వకాపొగ వారిని ఇది పునరావృతం అవుతే కచ్చితంగా బి పక్షాన తగిన చర్యలు తీసుకుంటాం అని వారికీ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి నాయకులు తదితరులు పాలుగొనడం జరిగింది.

# బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు ఘనంగా చేయాలి మానకొండూరు ఎమ్మెల్యే



అక్షర విజేత, మానకొండూరు: రానున్న బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ప్రజాభవన్ కార్యాలయంలో అన్ని మండలాల ఎమ్మార్వో ఎంపీడీవో ఎంపీఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడం వలన గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుతుందని రానున్న బతుకమ్మ దసరా దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్లు ఇన్చార్జీలు ప్రభుత్వం తరఫున ఏర్పాట్లు చేయాలని సూచించారు గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నేటి నుంచి వాటిని పరిష్కరిస్తూ పండుగ నాటికి సరియైన ఏర్పాటు చేయాలని అన్నారు గ్రామాల్లో ప్రధాన కూడళ్లను సుందరంగా చూపరులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు ఇన్చార్జీలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆయా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి వీధులలో ప్రధాన కూడళ్లలో వీధిలైట్లు వెలిగేలా చూడాలని ప్రభుత్వం అందించే సూచనలు సలహాలు పాటిస్తూ ముందుకు పోవాలన్నారు ప్రతి గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆడుకునే ప్రదేశాలలో పారిశుద్ధ్యం మరియు లైటింగ్ ఏర్పాటు ప్రజలకు ఏక్కడ కూడా ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండండి

## కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్



అక్షర విజేత కృష్ణ ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలను అరికట్టడానికి అవగాహన ఒక్కటే మార్గం సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వండి అని కృష్ణ మండల కేంద్రములోని జడ్పీ ఎచ్ ఎస్ స్కూల్ లో ఈరోజు ఎస్సై ఎస్ ఎం నవీద్ విద్యార్థులకు సైబర్ నేరాలు, పాక్సో కేసులు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి, బాల్య వివాహాల వల్ల నష్టాలు, చదువుపై శ్రద్ధ, లీడర్షిప్ లక్షణాలు, క్రీడలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని, తప్పుడు మార్గాలను ఎంచుకొని, వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాన ఒక్కటే మార్గం అని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. వాట్స్ అప్, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాల ద్వారా వచ్చే అనుమానిత లింక్ లను, ఏపీకె ఫైల్స్ ఓపెన్ చేయరాదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు. మీ కుమారుడు కూతురు అరెస్టై మా కస్టడీలో ఉన్నారని, కేసు లేకుండా వదిలెయ్యాలంటే డబ్బు పంపండి అని సిబిఐ, ముంబై పోలీస్, కస్టమ్స్, ఈడీ అధికారులమంటూ వచ్చే కాల్స్ కు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఏ పోలీస్ కానీ, మరే ఇతర దర్యాప్తు సంస్థలు గాని డబ్బు అడగవని అన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురి అయితే 1930 కి కాల్ చేసి గాని లేదా www.cybercrime.gov.in లో సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ASI సురేందర్ బాబు, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక యు పి ఎస్ తనిఖీ



అక్షర విజేత కృష్ణ కృష్ణా మండల నూతన మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది తనిఖీలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా అకాడమిక్ సంబంధించిన విషయాలపై చర్చించి, విద్యార్థుల హాజరు, మరియు వివిధ సమస్యలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులను, గ్రామ మాజీ సర్పంచ్,మాజీ ఎస్ ఎం సి చైర్మన్ లను అడిగి తెలుసుకోవడం జరిగింది అని అదేవిధంగా కృష్ణ మండల నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంలో నిజాముద్దీన్ ను గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్ పాఠశాల మాజీ ఎస్ ఎం సి చైర్మన్ వెంకటేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం మర్యాదపూర్వకంగా వారిని సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్ పాఠశాల ఎస్ ఎం సి మాజీ చైర్మన్ వెంకటేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. ఆర్. అజయ్ ఉపాధ్యాయులు శ్రీమతి పి జ్యోతి, శ్రీ ఉమేష్, శ్రీమతి. ప్రశాంతి శ్రీ హనుమదాసు వెంకటేష్, శివరాజ్,కుమారి కస్తూరి పాల్గొన్నారు

# స్వచ్ఛ వెహికల్స్ ఎక్కువసేపు ఒకే చోట ఉండకూడదు



అక్షర విజేత సిద్దిపేట కమీషనర్ నిన్నటి స్వచ్ఛ వెహికల్స్ జిపిఎస్ ట్రాకింగ్ ను పరిశీలించగా వార్డ్ నెంబర్ 39 లోని వెహికల్ ఒక గంట సమయం ఒకే చోట ఉండడం గమనించి ఎందుకు అని డ్రైవర్ ను ప్రశ్నించారు డ్రైవర్ మణికంఠ అపార్ట్మెంట్ వాళ్ళు తడి పొడి మరియు హానికర చెత్త లను కలిపి ఇస్తున్నారని వాటిని వేరు చేసేసరికి అంత సమయం పట్టింది అని చెప్పడం వల్ల కమీషనర్ ఆశ్రిత్ కుమార్ ఆ అపార్ట్మెంట్ వారికి అవగాహన కల్పించడం జరిగింది... ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత ఆ ఏరియా జవాన్ భాను శివ, పాషా, యాదగిరి డ్రైవర్ ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## బిచ్కుంద డిగ్రీ కళాశాలను

# సందర్శించిన సబ్ కలెక్టర్



అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ కు బాన్సువాడ డివిజన్ సబ్ కలెక్టర్ కిరణ్మయి సందర్శించారు. కళాశాల ప్రాంగణం తిరిగి పరిసరాల శుభ్రత, కళాశాలలోని పచ్చదనం చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. కళాశాలలోని తరగతులు,వసతులను అడిగి తెలుసుకున్నారు. కళాశాల న్యాక్ "ఏ" గ్రేడ్ సాధించి, స్వయంప్రతిపత్తి హెూదాను పొందడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ ను,అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. డిగ్రీ కళాశాలలో సమస్యలు ఉంటే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.జి. వెంకటేశం ,అధ్యాపకులు సబ్ కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుంద ప్రధాన రోడ్డుపై పారుతున్న మురుగు నీళ్లు... పట్టించుకోని అధికారులు..



అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి కామారెడ్డి జిల్లా బిచ్కుంద నుండి బాన్సువాడ కు వెళ్లే ప్రధాన రోడ్డు స్టేట్ బ్యాంకు వద్ద మురుగు నీళ్లు రోడ్డుపై పారుతున్నాయి. మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడం వల్లనే మురుగు నీళ్లు రోడ్డుపై వచ్చి చేరుతుందని ప్రజల విమర్శిస్తున్నారు. పంచాయతీ అధికారులు పంచాయతీ కార్మికులచే మురుగు కాలువను సరిగ్గా శుభ్రపరచడం లేదని ప్రజలు వాపోయారు. గత కొద్ది రోజుల నుండి రోడ్డుపై మురుగ నీళ్లు పారుతున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని పేర్కొన్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ రోడ్డుపై ప్రయాణం చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి కాలువలను శుభ్ర పరిచి రోడ్డుపైకి మురుగు నీళ్లు రాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# నర్మెట లో నూతన ఎస్బిఐ బ్యాంక్ ప్రారంభం



అక్షర విజేత నంగునూర్:- గ్రామీణ ప్రాంతంలో ఎస్బిఐ సేవలు మరింత వేగవంతం చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు అందిస్తుందని హైద్రాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా నర్మెట లోని నూతన ఎస్బిఐ శాఖను రీజినల్ మేనేజర్ అరుణ జ్యోతి తో కలసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సీజీ ఏమ్ మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంక్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు విరివిగా అందించడమే లక్ష్యమని, స్టేట్ బ్యాంక్ ద్వారా సన్న చిన్న కారు రైతులకు క్రాఫ్ లోన్స్ , వివిధ రకాల లోన్స్ తక్కువ వడ్డీ శాతంతోలోన్స్అందజేస్తుందని ,అదేవిదంగా మహిళ అభివృద్ధికి ప్రత్యేక రుణాలు అందజేస్తామని తెలిపారు. నూతంగా నర్మెట ఎస్బిఐ శాఖ ద్వారా ఇప్పటి నుండి దూరం వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ అరుణ జోత్యి, సిద్దిపేట ప్రాంతీయ కార్యాలయ అధికారులు నర్రా సంతోష్ చందర్ యాదవ్ , క్రాంతి కుమార్,నరేష్, నూతన బ్రాంచ్ మేనేజర్ స్వామి తో పాటు ఎస్బిఐ అసోసియేషన్ లీడర్స్ శంకర్, ఆంజనేయ ప్రసాద్, శ్రీ రామ్ తదితరుల పాల్గొన్నారు....

# ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ హృదయ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత నారాయణపేట/ ధన్వాడ ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య సిబ్బందికి ప్రపంచ హృదయ దినోత్సవ సందర్భంగా డాక్టర్ మునీర్ అహ్మద్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సూపర్వైజర్, ఏఎన్ఎమ్స్, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మసిస్ట్ ఆశలకు మరియు అటెండర్ వర్కర్లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది. అదేవిధంగా సఫాయిమిత్ర ఆరోగ్య శిబిర్ కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ బుడ్డ మరి తాండ, హనుమన్ పల్లి మరియు పాత పల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించడం జరిగింది

# ఘనంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో117వ షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు

-భగత్ సింగ్ ఆశయాలనుకొనసాగిద్దాం: జిల్లా ఏబీవీపీ కన్వీనర్ అక్షయ్ఏ



అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్: అదిలాబాద్ కేంద్రంలోని కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ వద్ద భగత్ సింగ్ జయంతిని అదిలాబాద్ జిల్లా కన్వీనర్ అక్షయ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి నీ పురస్కరించుకుని ప్రసంగిస్తూ... భారతమాత దాస్య శృంఖలాలు విముక్తికై ప్రాణ త్యాగం చేసిన వీరుడు, స్వాతంత్ర్యసమరయోధుడు
భగత్ సింగ్ ధైర్యానికి, త్యాగానికి, దేశభక్తికి ప్రతీక. భారతదేశ స్వాతంత్ర్యం కోసం అతని అచంచలమైన నిబద్ధత తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. మనం ఆయన జయంతిని ఘనంగా జరుపుకుంటూ తన ఆశయాలను కొనసాగించాలి. ఏబివిపి యువ మనస్సులను పెంపొందించడానికి మరియు సామాజిక మార్పు కోసం ఒక శక్తివంతమైన సాధనంగా, యువకులను అత్యున్నత స్థానంలో దేశాభివృద్ధి దేశ సంరక్షణ కై ప్రోత్సహించడానికి అన్నివేళలా పాటుపడి పనిచేస్తుంది. ఇట్టి కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్, నిఖిల్ ,కార్తీక్, మహేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు జీవనం తక్షణమే ఉపసంహరించుకోవాలి



-ఎస్ జి టి యు నంగునూరు మండల శాఖ

అక్షర విజేత, నంగునూర్ :- ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా రూపొందించిన జీవో నెంబర్ 25 తక్షణమే రద్దు చేయాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది స్థానిక నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రశస్త్ ట్రైనింగ్ విరామ సమయంలో ఉపాధ్యాయులందరూ జీవో నెంబర్ 25 కి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేశారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా జీవో నెంబర్ 25 ఉందని ,సర్దుబాటు పేరుతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తక్షణమే ఈ జీవోను రద్దు చేయాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు బాలకిషన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించుకోవడానికిఉపాధ్యాయులు తల్లిదండ్రులు అందరు కలిసి ఉద్యమించాలనిఎస్ జి టి యు నంగునూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శిశ్రీనివాసరెడ్డికోరారు. ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ జీవో ను రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని ఉపాధ్యాయులు అందరూ కలిసి రావాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం కోశాధికారిగోవర్ధన్ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాలు కొనసాగిద్దాం

-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలు

-నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాల మేరకు స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వనపర్తి మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ భగత్ సింగ్ 25 సెప్టెంబర్ 1907 గంగ పంజాబ్లో జన్మించారని చిన్న వయసులోని తీయబద్ధారని యుక్తవయసులో నాస్తికుడిగా ప్రజాసమ్యవాదిగా జీవించాలని కమ్యూనిస్టు మితావాదిగా హిందూ జాతీయవాదాన్ని కలిగి ఉన్నారు అన్నారు ఉన్న రాజకీయ వర్ణపాఠం నుంచి భారతదేశంలో అభిమానులను గెలుచుకున్నారని అన్నారు లహెూరా కుట్ర కేసుల్లో భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ లను మరణశిక్ష విధించారు ఆదేశించారని అన్నారు ఆయన ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో క్యాంప్ ఆఫీస్ పర్యవేక్షకులు అడ్వకేట్ బుచ్చన్న. కాశి నగర్ మర్రి సర్పంచి రాములు కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి భజన నాయకులు కూరగాయల రవి షఫీ క్యాంపు ఆఫీస్ ఇన్చార్జి చింతకాయ పార్టిసి నాయకుడు పూజారి దగ్గర స్వామి క్యాంప్ ఆఫీస్ సిబ్బంది కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండే నిప్పు కణం షాహిద్ భగత్ సింగ్: ఏఐవైఎఫ్



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. భారతదేశ చరిత్రలో మండే నిప్పు కణం షహీద్ భగత్ సింగ్, ఆయన చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖించ తగినదనినేతలు కొనియాడారు. శనివారం వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఏఐటియుసి, మహిళా సమాఖ్య, డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎత్తం మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు శివ, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం మాట్లాడారు. బ్రిటిష్ పార్లమెంటులో బాంబు వేసి భారత దేశ స్వాతంత్ర ఆకాంక్షను చాటిన యోధుడు భగత్ సింగ్ అన్నారు. 23 ఏళ్ల వయసులో దేశం గురించి ప్రజల గురించి ఆలోచించిన దూరదృష్టం ప్రశంసనీయమన్నారు. ఆయన పేరే యువతకు ఉత్తేజాన్నిస్తుందని, దేశభక్తిని రగులుస్తుందన్నారు. త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆ యోధుడి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి వారిలో ఉత్తేజం నింపాలన్నారు. ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా నేత కళావతమ్మ, ఏఐటీయూసీ నేతలు శ్రీరామ్, గోపాలకృష్ణ, డీహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు శివ, లక్ష్మీనారాయణ, రమణ, జయమ్మ, శిరీష,గణేష్, బాలరాజు, బన్నీ, భాను ప్రకాష్, మహేష్ చందు, చందు, మోహన్, రాము, రాజేష్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : అచ్చెన్నాయుడు.

-అచ్చెన్నాయుడు ను మర్యాద పూర్వకంగా కలిసిన భాగం రాకేష్. -భాగం ఫౌండేషన్ సేవలకు ప్రశంస.



అక్షర విజేత బోనకల్ : ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడును గోవిందపురం (ఏ) గ్రామానికి చెందిన భాగం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్నారై భాగం రాకేష్..అచ్చెన్నాయుడు స్వగృహంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి వందరోజుల పాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని గుర్తు చేస్తూ భాగం రాకేష్ అచ్చం నాయుడుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం జిల్లా తేదేపా పార్టీ బలోపేతానికి జిల్లా శ్రేణులు ఎలా పని చేస్తున్నారని రాకేష్ ను అడిగి కొంత సమాచారం సేకరించారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. భాగం సేవా ఫౌండేషన్ పేరుతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండాలని భాగం రాకేష్ ను అభినందించి ప్రోత్సహించారు ఈ యొక్క కార్యక్రమం లో రామిశెట్టి రవి, కావూరి సాయి శశాంక్, వడ్డెబోయిన ఉపేంద్ర పాల్గొన్నారు.

# ఆర్. బి. ఎస్. కే. టీం ద్వారా కంటి పరీక్షలు

-జడ్.పి.హెచ్.ఎస్ మరిపెడ




అక్షర విజేత మరిపెడ:- మరిపెడ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో ఆర్. బి. ఎస్. కే. టీం, తొర్రూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య, ఆప్తామెట్రిస్ట్ బాలాజీ పాఠశాలలోని 230 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో ఐదుగురు విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు నిర్ధారించారు. తదుపరి పరీక్షల కోసం వారిని మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లి తగిన చికిత్స చేయించడం జరుగుతుందని చెప్పారు. తరువాత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దృష్టిలోపం రాకుండా ఉండడానికి ఆకుకూరలు, పండ్లు, పాలు స్వీకరించాలని, అందువల్ల విటమిన్ ఏ సమృద్ధిగా లభించి, దృష్టి లోపాలు రావని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్, ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, రాజకుమారి, సుధా, పద్మ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని నూతన కూరగాయల మార్కెట్ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని మాదిగ హక్కుల దండోరా నాయకులు డిమాండ్ చేశారు.

ఈ మేరకు శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ శ్రీనివాస్ రావు లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు చిలుక రాజనర్సు మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా అంబేద్కర్ విగ్రహ పరిసరాలలో కూరగాయల వ్యాపారులు విక్రయాలు చేస్తున్నారని, ఇప్పటికే కాంట చౌరస్తా ను అంబేద్కర్ చౌరస్తా పిలుస్తున్నట్లు తెలిపారు.

బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కాబట్టి నూతన మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలన్నారు. చేయాలన్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

# ఉపాధ్యాయులు చేసిన కృషి మరువలేనివి



అక్షర విజేత మరిపెడ:- ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని మరిపెడ సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత రావు అన్నారు.గాలివారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో సుదీర్ఘ కాలంగా పనిచేసి ఇటీవల బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులు గుగులోతు వెంకన్న, లింగాల మహేష్ గౌడ్,ఫైజుద్దీన్,బాలు కు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు అవిశ్రాంతంగా కృషి చేశారని,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేసిన ఉపాధ్యాయుల కృషి మరువలేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,గాలివారిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.వెంకన్న,బి. మురళీధర్, వీరన్న,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో కాడెద్దులు మృతి

-కన్నీటి పర్యాంతమైన కౌలు రైతు దంపతులు



అక్షర విజేత మరిపెడ:- విద్యుదాఘాతంలో కాడెద్దులు మృతి చెందిన సంఘటన మరిపెడ మండలం మూలమర్రితండ గ్రామ పంచాయతీ శివారు వ్యవసాయ క్షేత్రంలో శనివారం చోటు చేసుకుంది. బాధిత కౌలు రైతు భూక్య బిచ్చ కథనం ప్రకారం. మూలమర్రితండాకు చెందిన కౌలు రైతు భూక్య బిచ్చ వ్యవసాయ పనుల నిమిత్తం తన కాడెద్దులను తొలుకుని వెలుతున్నాడు. ఈ క్రమంలో వ్యవసాయ క్షేత్రాల డొంకదారికి ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ తీగకుఎద్దులు తగిలాయి. దీంతో విద్యుత్ షాక్కు గురైన కాడెద్దులు అక్కడి అక్కడే మృతి చెందాయి. మృతి చెందిన కాడెద్దుల విలువ రూ. 1.50 లక్షలు ఉంటుందని, వ్యవసాయం చేసే అదును సమయంలో ఎద్దులను కోల్పోవడం తమకు చేయి విరిగినంతా పనయిందని కౌలు రైతు దంపతులు బిచ్చ, లింగమ్మ బోరున విలపించారు. తమను ప్రభుత్వం ఆధుకోవాలని బాధిత కౌలు రైతు దంపతులు వేడుకున్నారు.

# పథకాలకు పాతర ముఖ్యమంత్రి ఫోటోలతో జాతరా ?



-ఇదేనా ముఖ్యమంత్రి దసరా కానుక

-ప్రభుత్వ ఉద్యోగుల డీఎలకు ఇంత వరకు దిక్కు లేదు

-పీఆర్సీ గురించిన ఊసు లేదు

-ఎకరాకు రూ.7500 రైతు భరోసా మాటెత్తడం లేదు.

-మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. వనపర్తి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పాలన పేరుతో పతకాలను పాతర వేస్తున్నారని ముఖ్యమంత్రి ఫోటోలతో జాతర చేస్తున్నారని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదేనా ముఖ్యమంత్రి దసరా కానుక అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఎలకు ఇంత వరకు దిక్కు లేదు.పీఆర్సీ గురించిన ఊసు లేదు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో కష్టాలు మొదలయ్యాయని అన్నారు ఆరు గ్యారంటీల అమలును పట్టించుకోని ప్రభుత్వం ఆగమేఘాల మీద సీఎం ఫోటో ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టాలన్న ఆదేశాలపై ఆవేదన వ్యక్తం చేశారు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేసిన.
అరకొర రుణమాఫీతో చేతులు దులుపుకున్నారు . అన్నదాతలను బ్యాంకులు కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు రూ.4000కు ఆసరా పెన్షన్ పెంపు ఎప్పటి నుండో చెప్పడం లేదు మహిళలకు గృహజ్యోతి కింది రూ.2500 హామీ అటకెక్కించారు కళ్యాణ లక్ష్మికి తులం బంగారం లేదు ఆడబిడ్డలకు అమ్మవడి కింది రూ.12 వేలు, రూ.13 వేలు, కేసీఆర్ కిట్ మాయం చేశారు గర్భవతులకు న్యూట్రిషన్ కిట్ కట్ చేశారు
బతుకమ్మ చీరలు నిలిపేసి నేతన్నల బతుకుల్లో మన్నుపోశారు. అన్నారు హైడ్రా పేరుతో పేదల కంటికి కునుకు లేకుండా .. కూల్చివేతలతో వారి బతుకుల్లో నిప్పులు పోశారు
రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు పేదల బతులకును ఛిద్రం చేశారు రైతన్నలను ఆగం చేసి .. వ్యవసాయ రంగాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు కానీ ప్రతీ కార్యాలయం లో సీఎం రేవంత్ ఫోటో అక్టోబర్ 7 లోపు పెట్టాలని ఆదేశాలు ఇచ్చారుకానీ ప్రభుత్వం వచ్చి 10 నెలలైనా, 6 గ్యారంటీల అమలుకు మాత్రం ఆదేశాలు లేవు మండిపడ్డారు

# అంగన్ వాడిల ద్వారా చిన్నారులకు మనోవికాసం లభిస్తుంది - మానకొండూరు ఎమ్మెల్యే



అక్షర విజేత, మానకొండూరు: ఆటపాటలతో ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మనోవికాసం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పోషణ మాసోత్సవం కార్యక్రమాల్లో భాగంగా మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని మహిళా ప్రాంగణం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ కు ధీటుగా అంగన్వాడీలో చక్కటి భోధన ఉంటుందని, ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటివి ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితి గురించి స్థానిక ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి, ఏఎన్ఎం సిబ్బందికి ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తుందని, మూడు నెలలకు ఒకసారి మహిళలు తప్పక ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమం పై ప్రజలకు అవగాహన ఉండాలన్నారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది గ్రామంలోని పిల్లలందరికీ సమయం ప్రకారం టీకాలు వేయించేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, మండల వైద్యాధికారి ప్రణవ్, సిడిపిఓ శ్రీమతి, తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసంలో భాగంగా అవగాహనా సదస్సు



అక్షర విజేత నందిపేట్. పోషణ పక్షం లో భాగంగా నందిపేట్ సెక్టార్ లెవల్లో నందిపేట్ అంగన్వాడీ కేంద్రం లో ఈ రోజు పోషక విలువలు గాల ఆహారపదార్థాల గురించి గర్భిణీ లకి, బాలింత లకి, పిల్లల తల్లులకి తెలియచేయడం జరిగింది. మరియు పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం జరిపించాము. మరియుప్రతీ నెల 3వ శనివారం నాడు ఈ సి సి ఈ అంగన్వాడీ కేంద్రం లో జరిపినాము.గర్భిణీ, బాలింతలు, పిల్లల కి రక్తహీనత గురించి,సామ్ (తీవ్రలోపపోషణ )ఉన్నటువంటి పిల్లలకు ఎత్తు, బరువులు తీయడం జరిగింది.ఈ పిల్లలకి బాలామృతం -ం(ప్లస్ )గురించి తెలియజేసి పిల్లలకి పంపిణి చేయడం జరిగింది.ప్రీ స్కూల్ కరీకులం గురించి, ఎల్ కేజీ, యూకేజీ, సెలబస్ గురించి తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో సూపర్ వైసర్ రేఖ ,అన్నపూర్ణ ,సి ఎచ్ ఓ దేవన్న సర్,పి హెచ్ ఎన్ పద్మావతీ మేడం,గ్రామ పంచాయతీ సెక్రటరీ మహేందర్ సార్,ఐకేపీ పద్మావతీ మేడం సునీత,నందిపేట్ సెక్టార్ అంగన్వాడీ టీచర్స్, ఆయలు, ఏ ఎన్ మ్ , ఆశా లు,గర్భిణీ, బాలింత లు తల్లులు అందరు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయ బాటలో నేటి యువత పయనించాలి



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి పట్టణంలో భగత్ సింగ్ 117 జయంతిని ఎంసీపీఐ యూ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.రామ టాకీస్ సెంటర్ లో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించిన వీరుడు భగత్ సింగ్ అన్నారు. ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువతరంలో చైతన్యాన్ని రగిలించి మేల్కొలిపిందని అన్నారు. ఆనాటి అమరుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర్యమని కాని ఆ అమరుల కలలు ఈనాటి వరకు నెరవేరలేదని పేదరికం, దోపిడి పోలేదని, విద్య, వైద్యం ఉద్యోగం, దున్నేవానికి భూమి, గిట్టుబాటు ధరలు, ఆడపిల్లల జీవితాలకు భద్రత ఇంకెన్నో మరెన్నో సమస్యలు తీరే దారి కనుచూపుమేరలో కానరావడంలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి, అవకాశవాద, ప్రజావ్యతిరేక పాలన వల్ల ఈ దేశంలోని బడుగు,బలహీన వర్గాలు అన్ని వర్గాల ప్రజలు ప్రతిరోజు పడరాని పాట్లు పడుతున్నారన్నారు. అందుకే అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో దోపిడి పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, సతీష్, పోషన్న,షేక్ మహ్మద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయ స్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తీలో టీడీపీ కార్యాలయ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994లో టీడీపీ కార్యాలయానికి 8 గుంటల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించిందన్నారు. అట్టి భూమిని కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారని తెలిపారు. ఈ విషయంపై స్థానిక ప్రశ్నిస్తే తమను చంపుతామని బెదిరించడమే కాకుండా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుపెడతామని బెదిరిస్తున్నట్లు టీడీపీ నాయకులు ఆరోపించారు. పోలీస్ లతో పాటు సంబంధిత అధికారులకు విన్నవించుకున్న ఎవరు పట్టించుకోకపోడంతో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి టీడీపీ కార్యాలయానికి కేటాయించిన భూమిని రక్షించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

### మహేశ్వరం కందుకూరు లో

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి

**-మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ రేస్ లో నరేందర్ నాయక్ -కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా విశ్వాసం నమ్మకంతో పనిచేస్తున్న -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరేందర్ నాయక్ -ఎంత మంది పార్టీ మారిన తనపై ఎంతమంది ఒత్తిడి తెచ్చిన పార్టీ మారని వ్యక్తి -మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి**

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నరేందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు. కందుకూరులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎంతోమంది ఎన్నోసార్లు పార్టీ మారమని చెప్పిన ఓరి మాట వినకుండా ఎవరు వత్తులకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం విశ్వాసంతో ఇప్పటివరకు పార్టీని నమ్ముకొని పార్టీలో కొనసాగుతూ ఉన్నాను కాంగ్రెస్ పార్టీని ఎవరు నమ్మని వదిలేసి పోయిన పరిస్థితుల్లో కూడా నేను కాంగ్రెస్ పార్టీతో ఉండి పార్టీని రైతు కోసం నిరంత కృషిచేసి పార్టీ ప్రచారం చేస్తూ



అనంతరం పార్టీ నా శ్వాస గా పనిచేస్తున్నానని ఇప్పటికీ ఎప్పటికీ నా పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ కోసం శ్వాస ఉన్నంతవరకు పని చేస్తానని నరేందర్ నాయక్ అన్నారు. నేను చేసిన పని గుర్తించి నాకు మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్గా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీని ఆయన కోరారు.కాంగ్రెస్ ఎవరు పని చేశారు ఎవరు చేయలేదో పార్టీ నాయకులు గమనించి పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తించి పదవులు ఇస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. వాటికోసం మీరు ఇద్దరు కష్టపడ్డా నన్ను గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్గా అవకాశ కల్పించాలని నరేందర్ నాయక్ కాంగ్రెస్ పెద్దలను కోరారు.

# పదహారేళ్లుగా సేవలందించడం ప్రశంసనీయం

**-అక్షర ఫౌండేషన్ సేవలను అభినందించిన**

**-ఎంఎల్ సీ, ప్రొఫెసర్ కోదండరాం**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** పదహారేళ్లుగా సేవలందించడం ప్రశంసనీయమని శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం ప్రశంసించారు. అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ కేఆర్ కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సూర్యాపేట, విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైదరాబాద్, శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి, హనుమకొండ, మన అమ్మ హాస్పిటల్, సూర్యాపేట వారి సౌజన్యంతో శనివారం సూర్యాపేటలోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అక్షర ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలోఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సమజాభివృద్ధి, సమాజసేవే లక్ష్యంగా పని చేయుచున్న ప్రతి రంగంలో ప్రతిభావంతులను గుర్తించి ప్రత్యేక పురస్కారాలను అందజేస్తోన్న అక్షర ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి సేవలు అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజసేవ దిశలో అడుగులు వేయాలని, సమజాభివృద్ది కి పాటుపడాలని పిలుపు నిచ్చారు. అనంతరం వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రతిభావంతులను శాలువాలు, మెమంటోలు, మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా వాసుదేవ్, కుంట్ల ధర్మార్జున్, సుధీర్ కుమార్, అక్షర ఫౌండేషన్ అధ్యక్షులు ఉప్పు నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఉపేంద్రాచారి, బత్తుల ఉపేందర్, నరాల తిరుమల రెడ్డి, రుద్రంగి కాళిదాసు, నజీర్ బాషా, అప్పారావు, యాస శృతి, దేవులపల్లి ప్రశాంతి, యూసుఫ్, పాపయ్య, కందాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మం జోలికి వస్తే సహించేది లేదు



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన కారణంగా బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్ బస్తీ లోని వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ హిందువుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా లడ్డూను అపవిత్రం చేసి సనాతన ధర్మంపై కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. హిందూ ధర్మం జోలికి వస్తే సహించేది లేదని, తమ ఆచారాల మీద, దేవుళ్ళ ప్రసాదాల మీద, ఆలయాల మీద దాడులు జరిగితే ఊరుకునేది లేదన్నారు. సనాతన ధర్మం అనేది మతం కాదు, జీవన విధానం అని ఊరుకునేది లేదని, లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసిన ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ ఉత్సవ సమితి, హిందూ సంఘాల సభ్యులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారి కి అభినందనలు



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి గా బాధ్యతలు స్వీకరించిన గాదె.అనితదేవి ని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ నేతృత్వంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ బాధ్యులు గండి కరుణాకర్, దోమల లింగయ్య, సునీల్,బాయగాని.రాంమోహన్, గుగులోత్.వెంకన్న, గుండ్ల.వెంకన్న,సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జయంతి వేడుకలు

**-స్వాతంత్ర్య పోరాటాల్లో యువతకు స్ఫూర్తి భగత్ సింగ్**



**అక్షర విజేత నారాయణపేట/ ధన్వాడ** ధన్వాడ యువత ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు వీరమరణం పొందిన స్వాతంత్ర్య సమరయోధుడు, యువతకు ఆదర్శంగా నిలిచిన భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ధన్వాడ యువత భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో,రాఘవేందర్ గౌడ్.శ్రీశైలం, బాలరాజు,సాయికృష్ణ, సాయిప్రశాంత్, సాయిదేవా, శ్రీకాంత్,రావి, సందరవి,శ్రీహరి,వాల్మీకిసాయి, మురళీ, నవీన్,శివ,చంటి తదితరులు పాల్గొన్నారు

# పన్నుల సకాలంలో చెల్లించండి



**అక్షర విజేత సిద్దిపేట** కమిషనర్ అశ్రిత్ కుమార్ పన్ను వసూలు కొరకు నేరుగా ఫీల్డ్ మీదకు వెళ్లడం జరిగింది. అందులో భాగంగా సిద్దిపేట పట్టణంలోని ఎస్ ఆర్ కే కళాశాల యొక్క భవనం పన్ను 166313 , ఎస్ ఆర్ కే పాఠశాల భవనం పన్ను 326284 ఉండగా వసూలు చేపించటం కొరకు నేరుగా రెవెన్యూ అధికారితో వెళ్లి సకాలంలో పన్ను చెల్లించాలని యజమానులకు తెలపడం జరిగింది. ఇంటి పన్ను మరియు. నీటి పన్ను సకాలంలో చెల్లిస్తేనే పట్టణ అభివృద్ధి మరింత ముందుగా వెళుందని తెలిపారు. పన్నులు సకాలంలో చెల్లిస్తే అపార రుసుము బారిన పడకుండా ఉండవచన్నారు.

# కేజీబీవి గురుకుల పాఠశాల సందర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్



అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో గల కేజీబీవీ మరియు తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఆనంద్, గోవర్ధన్ రెడ్డి, జ్యోతి, భారతి లు ఆకస్మికంగా సందర్శించి. విద్యార్థులకు అందిస్తున్న ఆహారంను మరియు ఆహారం తయారుకు ఉపయోగిస్తున్న సరకులను పరిశీలించి. క్లాస్ రూంలలో విద్యార్థులతో మాట్లాడి ఆహారణాన్యత గురించి అరాతీశారు. ఆరోగ్యం కొరకు తీసుకుంటున్న చర్యలు, వైద్య పరీక్షల నిర్వహణ పై అడిగి తెలుసుకున్నారు.

కౌమరా దశలో సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే భవిష్యత్తులో ఆరోగ్యాంగా ఉంటారని తప్పకుండ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు.

# సీఐ దేవయ్యను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: ఉత్తమ పోలీస్ స్టేషన్ ల జాబితాలో తెలంగాణ రాష్ట్రంలోనే బెల్లంపల్లి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ మూడోవ స్థానానికి ఎంపికవడం ఇందుకుగాను సీఐ దేవయ్య ఇటీవల రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పోచంపల్లి హరీష్, ప్రదీప్ లు శనివారం సీఐ దేవయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ కి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ నేరాల నియంత్రణ, కేసుల నమోదు, చట్టాల అమలులో సీఐ దేవయ్య చూపిన నిబద్ధతే ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపిక అవడానికి కారణం అయ్యాయాన్నారు. ఇదే నిబద్ధతతో పని చేసి భవిష్యత్తులో పట్టణ ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని కోరారు.

## వంగ రాజేశ్వర్ రెడ్డి ని కలిసిన వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, బీఆర్ఎస్ నాయకులు,యువత





అక్షర విజేత, నంగునూర్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వంగ రాజేశ్వర్ రెడ్డి ఫామ్ హౌస్ లో వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులను కలిసారు వారు పలు అభివృద్ధికార్యక్రమాలకు కొరకై చర్చించారు సికింద్లపూర్ మాజీ సర్పంచ్ జయవర్దన్ రెడ్డి పుల్లూరు - మాజీ ఎంపిటిసి కొంచెం వెంకటేష్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, కనకరాజు నరసింహులు మాచాపూర్ మాజీ ఎంపిటిసి చుంచు ఎల్లయ్య అల్లిపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సిద్దిపేట డైరెక్టర్ చంద్రశేఖర్ నర్సాపూర్ బి ఆర్ ఎస్ వి సిద్దిపేట నాయకులు కర్రోళ్ల సతీష్ ఇబ్రహీం నగర్ చిన్నకోడూర్ బిఆర్ఎస్ వి మండల నాయకులు శ్రావణ్ గౌడ్ అలాగే వివిధ గ్రామాల యువత నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ప్రతిఒక్కరు భగత్ సింగ్ జీవిత చరిత్ర చదవాలి




అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్ 117 వ జయంతి నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి లింగం రవి, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువకుల చేతిలో ఉందని కొన్ని మతోన్మాద పార్టీలు సంస్థలు దేశ సమగ్రతను, లౌకికవాదాన్ని రాజకీయ లబ్ధి కోసం విచ్చిన్నం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి ఎంతో మంది యువత ప్రాణాలను తృణప్రాయంగా వదిలారనే విషయం ప్రతి భారతీయుడు గుర్తుంచుకోవాలన్నారు. యువత మాదకద్రవ్యాలు, మత్తు పానీయాల వైపు చూడకూడదని, విద్యా, ఉపాధి రంగంలో ముందుండాలని కోరారు. భగత్ సింగ్ ఆశయాల బాటలో నేటి యువత పయనించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల సత్యం, జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్, కో కన్వీనర్ సిద్దార్థ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవేన రవీందర్, జిల్లా నాయకులు పర్శ శ్రీనివాస్, రావుల రవి, మిట్టపల్లి శ్రీనివాస్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రుర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్(ఐపీఎస్)

**-డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలి**



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ (ఐపీఎస్)తొర్రూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు(5 ఎస్) అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు.వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు సీఐ జగదీష్, ఎస్.ఐలు ఉపేందర్, రామ్ జీ,ట్రైనీ ఎస్.ఐ కృష్ణ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గురుకులంలో 117వ షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు

**-భగత్ సింగ్ ఆశయాలనుకొనసాగిద్దాం!!**



అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్: అదిలాబాద్ కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో శనివారం 117వ షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జయంతిని పురస్కరించుకుని ప్రిన్సిపల్ గోవర్ధన్ ఉపాధ్యాయులు, రాజేంద్రప్రసాద్, విశ్వనాథ్ ప్రసంగిస్తూ... భారతమాత దాస్య శృంఖలాలు విముక్తికై ప్రాణ త్యాగం చేసిన వీరుడు,

స్వాతంత్ర్యసమరయోధుడు భగత్ సింగ్ ధైర్యానికి, త్యాగానికి, దేశభక్తికి ప్రతీక. భారతదేశ స్వాతంత్ర్యం కోసం అతని అచంచలమైన నిబద్ధత తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. మనం ఆయన జయంతిని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవాలని అంటూ ఉపాధ్యాయుడు విశ్వనాథ్ మాట్లాడుతూ ఎందరో దేశం కోసం పోరాటం చేసినవాళ్లు ఉన్నారు. కాకిలా కలకాలం బతకడం కన్నా.... హంసల ఆరేళ్లు బతకడం మిన్న... నిస్వార్థం నిజమైన త్యాగం అనే మాటకు నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్, అందుకే స్వాతంత్ర సమరయోధులలో మొదటగా గుర్తొచ్చేది భగత్ సింగ్ మరియు సుభాష్ చంద్రబోస్, ఆ మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడల్లో నడుచుకుంటూ. విద్యార్థులు వారి విద్యాభివృద్ధి నీ పెంపొందించడానికి మరియు సామాజిక మార్పు కోసం ఒక శక్తివంతమైన సాధనంగా, ఉపయోగిస్తూ అత్యున్నత స్థానంలో దేశాభివృద్ధి దేశ సంరక్షణ కై ప్రోత్సహించడానికి అన్నివేళలా పాటుపడి గురుకుల బడి పనిచేస్తుంది. దేశ నిర్మాతలు మీరే అని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గోవర్ధన్ విద్యార్థులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోవర్ధన్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్,సురేష్, ప్రకాష్, విశ్వనాథ్,దేవేందర్, ఓదెన్న రాజు, విజయ్ సింగ్ చౌహాన్, సతీష్, గజేందర్, రాజు నర్మద, సృజన విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ప్రభుత్వ భూములను రక్షించాలి

అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం రవీంద్ర నగర్ లో గల 170 ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు చేపడుతున్నారని అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆరోపించారు. అయన మాట్లాడుతూ కబ్జాదారులకు ఎలాంటి పత్రాలు, రెవెన్యూ మున్సిపాలిటీ పరిమిషన్ లు లేకుండా అక్రమ కట్టడాలు కడుతున్నారని అన్నారు. పాత బస్టాండ్ నుండి కాంటా చౌరస్తా వరకు ఐదు అంతస్తుల బిల్డింగులు, సెల్లర్స్ కట్టినప్పటికీ ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తున్నాన్నారు. బెల్లంపల్లిలో ప్రభుత్వం భూములు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి పిడిఎఫ్ నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# కరీంనగర్ స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**- అవినీతి ఆస్కారం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**



**అక్షర విజేత, కరీంనగర్:** కరీంనగర్ స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు కరీంనగర్ స్మార్ట్ సిటీ లో మొత్తం 47 పనులు ప్రారంభించగా 25 పనులు పూర్తయ్యాయనీ మరొక 20 పనులు ప్రస్తుతం నడుస్తున్నాయని రెండు పనులు ప్రారంభం కాలేదని కరీంనగర్ మున్సిపల్ అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు స్మార్ట్ సిటీలో ఇప్పటికే పూర్తైన ప్రస్తుతం నడుస్తున్న పనులపై మంత్రి పొన్నం ప్రభాకర్ సలహాలు సూచనలు చేశారు ఇప్పటికే అంబేద్కర్ స్టేడియంలో చేపట్టిన పెండింగ్ పనులు నెలరోజుల్లోపు పూర్తి చేయాలని డెడ్లైన్ విధించారు స్మార్ట్ సిటీ లో భాగంగా కరీంనగర్ లో 27 స్కూల్ లు డెవలప్మెంట్ చేయగా అందులో ఎన్ని పూర్తయ్యాయి డెవలప్మెంట్ లో భాగంగా చేసిన అభివృద్ధి మౌలిక వసతులు ఏం చేశారని ఆరా తీశారు స్మార్ట్ సిటీ లో భాగంగా పూర్తైన స్కూల్ లు ఇతర పనులను త్వరలోనే ప్రారంభించుకోవడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు స్మార్ట్ సిటీ లో భాగంగా అభివృద్ధి చేసుకున్న సర్కస్ గ్రౌండ్ నగర ప్రజలకు ఎంత వరకు ఉపయోగపడుతుంది దాని మెయిన్టనేన్స్ కి వస్తున్న ఆదాయం తదితర వాటిపై ఆరా తీశారు ఈ లెర్నింగ్ స్మార్ట్ క్లాస్ రూం ల గురించి అడిగి తెలుసుకున్నారు స్మార్ట్ సిటీ లో భాగంగా కరీంనగర్ లో అభివృద్ధి చేస్తున్న జంక్షన్ లు ఓల్డ్ పవర్ హౌజ్ జంక్షన్ హెచ్ కెఆర్ జంక్షన్ సదాశివపల్లి జంక్షన్ తెలంగాణ చౌక్ తదితర వాటిపై ప్రాజెక్టర్ ద్వారా వీక్షించారు కొన్ని జంక్షన్ లకు అనుమతి లేకుండా ఇష్టారీతిన అంచనా విలువ పెంచారని వాటి వివరాలు సేకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ ను ఆదేశించారు నగరంలో ఉన్న డంపింగ్ యార్ట్ విషయంలో పీఏంసీ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు సరైన విధానాలు పాటించకపోవడం వల్లే డంపింగ్ యార్డ్ మంటలు అంటుకొని కరీంనగర్ పట్టణం పొగ భారిన పడుతుందని తెలిపారు డంపింగ్ యార్డ్ పై ఏం చేస్తే బాగుంటదన్న దానిపై అధికారుల తో చర్చించారు స్మార్ట్ సిటీ లో భాగంగా రోడ్ల పై వరద నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు ఏబీడీ ప్రాంతాలు లేబర్ అడ్డా రోడ్ నుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు పై చేసిన దానిపై ఆరా తీశారు కరీంనగర్ లో నిర్మించిన కమాండ్ కంట్రోల్ లో సిటీ నుండి అనుసంధానం పై అయినా కెమెరా లు ఎన్ని ఎన్ని ప్రాంతాల్లో మైక్ సిస్టమ్ ఏర్పాటు చేశారు వైఫ్ హాట్ స్పాట్ ప్రాంతాలు ఎన్ని ఏర్పాటు చేశారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు మహిళా డిగ్రీ కాలేజి లో ఏర్పాటు చేసిన వర్షపు నీటి ఇంకుడు గుంతల పనితీరు అందులో ఉపయోగిస్తున్న మెటీరియల్ ఎన్ని నీళ్ళు లోపలికి వెళుంది తదితర వివరాలు ఆరా తీశారు ధోభీఘట్ పెండింగ్ ఎలక్ట్రిక్ కనెక్షన్ లపై సూచనలు చేశారు ప్రస్తుతం నడుస్తున్న పనుల్లో క్వాలిటీ &క్వాంటిటీ మెయింటెయిన్ చేయాలని అధికారులను ఆదేశించారు ఎన్జీటి కేసుపై డిసెంబర్ వరకు ఉండడంతో దానిపై ఏం చేస్తే బాగుంటదని అధికారులతో చర్చించారు ప్రస్తుతం కడుతున్న కట్టడాలు త్వరలోనే విజిట్ చేస్తానని ఎక్కడ నిర్లక్ష్యం కనిపించిన సహించేది లేదని హెచ్చరించారు మానేరు రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు ప్రాజెక్ట్ లో మంజూరైన నిధులు ఇప్పటి వరకు చేసిన పనులు ఇంకా చేయాల్సినవి బ్యూటిఫికేషన్ తదితర వాటిపై ఆరా తీశారు రైలింగ్, ల్యాండ్ స్కెపింగ్ మ్యూజికల్ పార్క్ తదితర యానిమేషన్ చిత్రాలను చూశారు మానేరు రివర్స్ ఫ్రంట్ డెవలప్మెంట్ లో కేబుల్ బ్రిడ్జి బయట వరకు ఉండే నీటి నిల్వ తదితర వాటిపై సూచనలు చేశారు.

# భగత్ సింగ్ జయంతి, వర్ధంతిలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి

**- యుఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంద గణేష్**




**అక్షర విజేత, కరీంనగర్ :** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతిని పురస్కరించుకొని భగత్ నగర్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి జిల్లా కార్యదర్శి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం వీరోచిత పోరాటం చేసిన గొప్ప యోధుడని అన్నారు ఈ దేశానికి స్వాతంత్ర్యం రావడం కోసం బ్రిటిష్ పాలకుల చేతిలో మరణించడం కంటే జైలు జీవితం గడిపి ఉరికంబాన్ని సైతం ఎక్కి నాకు దేశ స్వాతంత్రం ముఖ్యం నా ప్రాణాలు ముఖ్యం కాదని చెప్పి దేశం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన గొప్ప యోధులని అన్నారు అలాంటి మహనీయుని యొక్క జయంతి వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు భగత్ సింగ్ స్ఫూర్తితో అందరికీ విద్యా ఉపాధి కలగాలని లక్ష్యంతో పోరాడుతామని తెలిపారు భగత్ సింగ్ యొక్క అడుగుజాడల్లో మతోన్మాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు యువకులు ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు ఉపాధి కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు అలాగే బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్య యొక్క దేశ సమగ్రతను దెబ్బతీసే కుట్ర చేస్తుందని దాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ఉందని అన్నారు అదేవిధంగా యూనివర్సిటీల యొక్క హక్కులను కాలరాస్తూ ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ యొక్క జీవిత చరిత్రను అందరికీ తెలిసేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు గణేష్ అభిలాష్ సాయి కుమార్ అభి కుమార్ సందీప్ సంతోష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి - డీపీఓ యాదయ్య



**అక్షరవిజేత,టేక్మాల్ :** టేక్మాల్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరు కృషి చెయ్యాలని డీపీఓ యాదయ్య అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకి ముఖ్య అతిథిగా డిపిఓ యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామ ప్రజల సమక్షంలో ఆయన చర్చలు జరిపారు.. అలాగే రాబోయే పది రోజులలో డాక్టర్ వాటర్ ప్లాంట్ పునః ప్రారంభించడానికి కృషి చేస్తానని రాకేష్ తెలిపారు.. గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి సమస్యపై గ్రామ ప్రజల సూచన మేరకు ప్రతిరోజు గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తానని రాకేష్ హామీ ఇచ్చారు. అలాగే స్వచ్ఛతాహి సేవ- 2024 పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామం స్వచ్ఛతగా ఉండేలా చూడాలని గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, దుస్తులు పంపిన చేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓ యాదయ్య,ఏపిఓ రియాజుద్దీన్,గ్రామ కార్యదర్శి రాకేష్ కుమార్, మిషన్ భగీరథ ఎయ్ సాయి కృష్ణ,వైద్య సిబ్బంది భూదేవి, అంగన్వాడీలా సూపెర్వైజర్ శైలజ,అంగన్వాడీ టీచర్స్ , ఆశా వర్కర్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, బిఆర్ఎస్ నేతలు రవి,నాయికోటి భాస్కర్,కమ్మరి సిద్దయ్య,వివిధ పార్టీల ముఖ్య నేతలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం!!

**-ముఖ్య అతిథులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.!**

**-శివంపేట మండల మాజీ ప్రజాప్రతినిధులు.!!**





**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నిమర్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, స్థానిక శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ, శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు శివాజీ యువసేనయూత్ సభ్యులు, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కుక్కల నియంత్రణ కేంద్రం ను సందర్శించిన డాక్టర్.పి.జగత్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత సిద్దిపేట** 28 తారీకు09నెల రోజున ప్రాంతీయ పశు వైద్యశాల, సిద్దిపేట జిల్లా యందు ప్రపంచ రాబీస్ దినోత్సవం-2024 సందర్భంగా పెంపుడు కుక్కలకు రాబీస్ టీకాలు 34 వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జరిగిన సమావేశం లో డాక్టర్.పి.జగత్ కుమార్ రెడ్డి, జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ, అధికారి,సిద్దిపేట జిల్లా టీకాల కార్యక్రమము ను ప్రారంభించి, నిర్వహించిన సమావేశంలో పెంపుడు జంతువుల యజమానులకు రాబీస్ వ్యాధి యొక్క కారకము, వ్యాధి వ్యాప్తి, వ్యాధి నిహారణ గురించి అవగాహన కల్గించడం జరిగినది. ఈ సమావేశంలోస్థానిక సహాయ సంచాలకులు, సిద్దిపేట వీధి. కుక్కల కాటు వలన ధూష్పభావాలు మరియు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, కుక్క కరచిన తరువాత తీసుకోవలిసిన జాగ్రత్తలు గూర్చి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్.పి.విజయ సారధి, రాము, రాజు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం తరువాత డాక్టర్.పి. జగత్ కుమార్ రెడ్డి,వీధి కుక్కల నియంత్రణ కేంద్రం ను సందర్శించి తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి అందులో పనిచేయయుచున్న సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగినది.

# పెద్దమ్మ గుడి అభివృద్ధి కొరకై ఆర్థిక సహాయం వంగ రాజేశ్వర్ రెడ్డి



**అక్షర విజేత,నంగునూర్:-** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామం ముదిరాజ్ సంఘం వారు పెద్దమ్మ గుడి అభివృద్ధి కొరకై ఈరోజు వంగ రాజేశ్వర్రెడ్డిమర్యాదగాపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి అన్న గారు వారికి పెద్దమ్మ గుడి అభివృద్ధికి సహకరిస్తాని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గట్టు బాలయ్య, సభ్యులు గట్టు లక్ష్మయ్య గట్టు రాములు ఆకుల కనకయ్య కాలకుంట్ల రాజు కాలకుంట్ల శ్రీను తేలు రమేష్ తేలు సురేష్ గట్టు బాలరాజు మిట్టపల్లి బాలరాజు మోతకాని అశోక్ అప్పలచెరువు సురేష్ గట్టు బాబు పోశెట్టి మహేష్ రాజేష్ హరీష్ సాయి నరేష్ రాజేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

### గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో
## స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



అక్షర విజేత సిద్దిపేట స్వచ్ఛత హి సేవ 2024 లో భాగంగా గవర్నమెంట్ ఆఫీసులను క్లీనింగ్ చేయడంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ పరిసరాలను, సిద్దిపేట పట్టణంలోని వివిధ వార్డు లలోని యువతీ యువకులు మరియు ఆ కళాశాల ఎన్ సి సి.ఎన్ ఎస్ ఎస్.విద్యార్థులతో పరిసరాలను శుభ్రపరచడం జరిగినది.మరియు స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత ఎన్ సి సి.ఎన్ ఎస్ ఎస్. కో ఆర్డినేటర్స్ మరియు ఐటీసీ వావ్ ఈ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ప్రశాంత్, జవాన్ భాను శివ,ఖాజా పాషా లు పాల్గొనడం జరిగింది

## దళితుల విస్మరించిన కాంగ్రెస్.

### -దళిత హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన దళితుల సమస్యలను పట్టించుకోవటం లేదని దళిత హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రవీందర్ విమర్శించారు. డిహెచ్పిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దళితుల సమస్యలపై శనివారం జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో దళిత విద్యార్థులకు 25% సీట్లు రిజర్వేషన్ అమలు చేయటం లేదన్నారు. ఎస్సీ నిరుద్యోగులు పెట్టుకున్న పరిశ్రమలకు సబ్సిడీ డబ్బు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు దున్నుతున్న భూములకు సీలింగ్ యాక్ట్ అమలు చేయరాదన్నారు. బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. సాంఘిక సంక్షేమ హాస్టల్లో వసతులు లేవన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలన్నారు. ఇళ్ల స్థలాలు ఇండ్లు రేషన్ కార్డులు దళితులకు ఇవ్వడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు శ్రీరామ్, రమేష్, రాజేష్, అన్మగాళ్ళ రమణ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో ఘనంగా
## టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు



అక్షర విద్యత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: మెదక్ జిల్లా కౌడిపల్లి తునికి నల్ల పోచమ్మ ఆలయంలో టీ వై జె ఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్ రావు కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు,కుంకుమార్చన,అర్చన వంటి కార్యక్రమాలు చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం డి రామానాయుడు వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ, కేక్ కట్ చేయడం జరిగింది అలాగే కౌడిపల్లి ప్రభుత్వహాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది వృద్ధాశ్రమంలో వృద్ధులు మాట్లాడుతూ టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో చల్లగా ఉండాలని వారు దీవెనలు అందించారు అనంతరం కౌడిపల్లి రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు చారి, ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు చారి, మాట్లాడుతూ టీ వై జె ఎఫ్ యూనియన్ స్థాపించి జర్నలిస్టుల కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వం తరపున జర్నలిస్టులకు రావలసిన కావలసిన హక్కుల సాధన కోసం ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ యూనియన్ సభ్యులకు ఏ సమస్య వచ్చినా తక్షణమే అక్కడ వాలిపోయి సమస్యలని పరిష్కరించడంలో అలుపెరుగని జితేంద్రుడు, అలాంటి గొప్ప వ్యక్తి జన్మదినాన్ని జరుపుకుంటున్న అందుకు జర్నలిస్టులకు గర్వకారణం అని అన్నారు. జర్నలిస్ట్ యూనియన్ తరపున కౌడిపల్లి రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ తరుపున జితేందర్ రావు కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి వై జె ఎఫ్ యూనియన్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు చారి,టీ వై జె ఎఫ్ రాష్ట్ర నాయకులు రవికుమార్ గౌడ్, కొల్చారం మండలం అధ్యక్షుడు శ్రీశైలం, సభ్యులు మధు, మెదక్ వనదుర్గా మాత ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల యాదగిరి, రవి, భరత్ గౌడ్, రమేష్, లింగం గౌడ్, జమీర్, శ్రీశైలం, ప్రవీణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

### -మండల విద్యాధికారి వజ్జల పావని



అక్షర విజేత: చిగురుమామిడి చిగురుమామిడి మండలం లో విద్యాభివృద్ధి కి ఉపాధ్యాయులు కృషి చేసి, జిల్లాలోనే చిగురుమామిడి మండలం ను ప్రథమ స్థానంలో నిలుపాలని మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వజ్జల పావని కోరారు. ఈ సందర్బంగా ఆమెను మండల డి.టి.ఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో డి.టి.ఎఫ్ మండల అధ్యక్షులు చెప్యాల మునిప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండి రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శులు రాంచంద్రారెడ్డి, కరుణాకర్, నిరంజన చారి తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో వైద్య శిబిరం



అక్షర విజేతనర్సింహులపేట మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో86మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఆరుగురు దగ్గు జలుబుతో, 8మంది దురదతో బాధపడుతున్న వారికి మందులుపంపిణి చేశారు,కొద్ది మంది విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఐరన్ టాబ్లెట్స్ ఇచ్చి ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి,డాక్టర్ చైతన్య సూచించారు, ఈకార్యక్రమంలో హెచ్.వి సుజాత హెచ్. వి మంగమ్మ, యం.ఎల్.హెచ్.పి అన్వేష్, ఎ.యన్.యం ప్రసన్న కుమారి. ఆశ కార్యకర్త జ్యోతి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎంఈఓ బాధ్యతల స్వీకరణ



అక్షర విజేత కొండపాక (కుకునూరు పల్లి) కుకునూరుపల్లి మండల ఎంఈఓ గా నియమితులైన బచ్చలి సత్తయ్య శనివారం నాడు బాధ్యతలు స్వీకరించాడు. మండల కేంద్రమైన కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బచ్చలి సత్తయ్య ఎంఈఓ గా నియమితులయ్యారు. శనివారం నాడు గతంలో పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల పాఠశాల నుండి ఉపాధ్యాయులు హాజరై అభినందనలు తెలిపారు

## మాల్ రెడ్డి రామ్ రెడ్డి కి శాలువాతో సత్కారం

### -తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి
### -వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎస్టీ సెల్ చైర్మన్ రామావత్ జగన్ లాల్ నాయక్
### -ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ గాంధీ నాయక్



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి నీ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేయడం జరిగిందని మాజీ ఎస్టీ సెల్ చైర్మన్ రామావత్ జగన్ లాల్ నాయక్, ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ గాంధీ నాయక్ అన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పలు సమస్యల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన మల్ రెడ్డి రామ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, నాయకునికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ నాయక్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నేనావత్ శంకర్ నాయక్, ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి చందు నాయక్, రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్ నాయక్ ,సురేష్ నాయక్,రామావత్ పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం

### -రాజీమార్గమే రాజమార్గం... -జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద...



అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిది: మెదక్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద ప్రసంగించారు. ద్వేష భావాలను తగ్గించుకొని కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు.చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి గారు అన్నారు. నేడు జరిగిన లోకదాలతో 3034 కేసులు రాజీ కుదర్చడం జరిగిందని ఇందుకుగాను 76, లక్షల 13 వేల రూపాయలు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు.కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి లక్ష్మీ శారద సీనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ జితేందర్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్చంద్ తో పాటు కోర్టు సిబ్బంది న్యాయవాదులు స్వచ్ఛహి సేవా కార్యక్రమంలో భాగంగా కోర్టు ఆవరణలో పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించి వ్యాధుల నివారణ కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్, న్యాయవాదులు, పోలీస్, కక్షిదారులు పాల్గొన్నారు.

# జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు పై సమీక్ష సమావేశం



**అక్షర విజేత సిద్దిపేట** శనివారం జిల్లాలోని సిద్దిపేట అర్బన్ మండలంలో గల కేజీబీవీ, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం, చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లను ఫుడ్ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న ఆహార వివరాలను మరియు వారి ఆరోగ్య సంరక్షణకుతీసుకుంటున్న చర్యలనుఅడిగి తెలుసుకున్నారు. అలాగే చిన్నకోడూరు మండల కేంద్రంలో గల నాలుగో నెంబర్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి చిన్నారులకు, గర్భిణీలకు మరియు బాలింతలకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. చిన్నారుల బరువు, ఎత్తును కొలిచి వారి ఆరోగ్య స్థితిని కనుక్కున్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఆహార భద్రత చట్టం–2013 జిల్లాలో అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ద్వారా జాతీయ ఆహార భద్రత చట్టం ప్రకారం తీసుకున్న చర్యలను సంబంధిత శాఖల జిల్లా అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు మాట్లాడుతూ రాజ్యాంగంలో సూచించిన జీవించే హక్కులలో ప్రధానమైనది నాణ్యమైన ఆహారం పొందే హక్కు అని దాని ప్రకారం దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలనే ఉద్దేశంతో జాతీయ ఆహార భద్రత చట్టం 2013 ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. ఆ చట్టం ప్రకారం జిల్లాలోని నిరుపేదలకు ఆహార భద్రత కార్డుల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన మొత్తంలో బయోమెట్రిక్ లో వేలిముద్రలు రావడంలేదని, ఐరిష్ పనిచేయడం లేదని తదితర ఎలాంటి అభ్యంతరాలు చూపకుండా 100% రేషన్ సరుకులను అందించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు, గురుకులాలలో చదివే విద్యార్థుల పట్ల ప్రేమతో సొంత బిడ్డల్లాగా వారికి మెనూ ప్రకారం నాణ్యమైన శుభ్రమైన ఆహారం అందించేలా జిల్లా, మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని వారికి ఇప్పటినుండే నాణ్యమైన ఆహారం అందిస్తే ఆరోగ్యవంతమైన భారతావని రూపొందుతుందని అన్నారు. హాస్టల్లో మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం వివిధ రకాలైనవి అందించాలని అన్నారు. బాలికలకు రక్తంలో 12 నుంచి 14 శాతం హిమోగ్లోబిన్ ఉండాలని ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థులకు రక్త పరీక్షలు చేయించి రక్తం తక్కువ ఉండి ఎనీమియా బారిన పడిన విద్యార్థులకు ప్రత్యేకంగా పల్లి పట్టి, పాలు తదితర పౌష్టికాహారం ప్రత్యేకంగా అందించి వారి ఆరోగ్య స్థాయిలు పెరిగేలా చూడాలని అన్నారు.

అంగన్వాడి కేంద్రాలలో చిన్న సైజు గుడ్లను గమనించడం జరిగిందని 40 గ్రాములకు మించని కోడిగుడ్లను వాపసు చేయాలని అన్నారు. నలుగురు, ఐదుగురు మాత్రమే పిల్లలు ఉన్న అంగన్వాడి కేంద్రాలను కలిపి ఒక అంగన్వాడీ కేంద్రంను ఏర్పాటు చేయుటకు అవకాశాలను పరిశీలించాలని అన్నారు. పిల్లలు బరువుకు తగ్గట్టు ఎత్తు పెరిగేలా ప్రణాళిక బద్ధంగా అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందించాలని బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందజేయడం పట్ల నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. డెలివరీ ల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు గర్భిణీలను తీసుకువచ్చి ప్రసవం పూర్తి అయ్యేవరకు ఆస్పత్రిలో ఉండడానికి సరైన గదులు లేవని ఆశ కార్యకర్తలు తమ దృష్టికి వారి ఇబ్బందులను తీసుకువచ్చారని ఆస్పత్రిలో ఆశ వర్కర్ల కోసం వెయిటింగ్ గదులను సమకూర్చాలని అన్నారు. మిగతా జిల్లాలతో పోలిస్తే సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ హాస్టల్ లు, గురుకులాలు, కేజీబీవీలు, అంగన్వాడీలలో నాణ్యమైన పౌష్టిక ఆహారం అందిస్తున్నారని, మండల స్థాయిలో తాసిల్దార్, ఎంపీడీవో, మండల వైద్యాధికారులతో త్రిసభ్య కమిటీ వేసి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లు, గురుకులాలలో ఆహార నాణ్యత, పరిశుభ్రతను జిల్లాలో పర్యవేక్షిస్తున్నందుకు జిల్లా అధికార యంత్రాంగాన్ని అభినందించారు.

అలాగే ఆస్పత్రుల్లో ప్రసూతి సేవలు కూడా బాగా జరుగుతున్నాయని అభినందించారు. జిల్లాలోని బెజ్జంకి మండలంను ఆహార భద్రత చట్టం అమలు మోడల్ మండలంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం 2013ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తి చర్యలు తీసుకుంటదని అన్నారు. మెనూ ప్రకారం హాస్టల్లల్లో పౌష్టిక ఆహారం అందేలా పర్యవేక్షిస్తామని, విద్యార్థులే కేంద్రంగా సంపూర్ణంగా ఆరోగ్యవంతంగా ఎదిగేలా పౌష్టికాహార కల్పన, ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకొని ఆరోగ్యవంతమైన ఎదుగుదలగల పిల్లలు ఉన్న జిల్లాగా సిద్దిపేట జిల్లాను రూపొందిస్తామని ఈ సందర్భంగా కమిషన్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ జయదేవ్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, పౌరసరఫరాల మేనేజర్ ప్రవీణ్, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, డిడబ్ల్యూఓ శారద, డి ఎం అండ్ హెచ్ ఓ, జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, రెసిడెన్షియల్ స్కూల్లో డి సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు పాటించాల్సిందే - కలెక్టర్ పమేలా సత్పతి

**అక్షర విజేత, కరీంనగర్:** ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు పాటించాల్సిందేనని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ ఆధ్వర్యంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పై కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఐఎంఏ జిల్లా అధ్యక్షులు నరేష్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా డిఆర్ఏ చైర్ పర్సన్ గా ఉన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఆసుపత్రిలో రిసెప్షన్ సెంటర్ వద్ద వైద్య సేవలు వివరాలు వైద్యుల వివరాలతో పాటు ఏర్పాటు చేసిన బోర్డును ఏర్పాటు చేయాలన్నారు ఆరోగ్య మహిళా పథకం గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు కనీస సౌకర్యాలు అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించాలన్నారు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఐదు పడకల కంటే ఎక్కువ ఉన్న ప్రతి ఆసుపత్రి విధిగా వాహనాల నిలుపు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు 50 మీటర్ల కంటే ఎక్కువగా ఎత్తు ఉన్న భవనాలకు అగ్నిమాపక శాఖ నుండి ఎన్ఓసి తీసుకోవాలన్నారు పాత ఆస్పత్రుల నిర్వాహకులు ఆరు నెలల్లోగా వాహనాల నిలుపుదల సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు బయో మెడికల్ వ్యర్థాలను మునిసిపాలిటీ



కి అందించే వ్యర్థాలతో కలుపవద్దని సూచించారు అన్ని పత్రాలు తీసుకున్న ఆసుపత్రులకు అనుమతులను మంజూరు చేస్తామని పేర్కొన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ డిఆర్ఏ కన్వీనర్ డిఎంహెచ్ఓ సుజాత నగరపాలక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ట్రైన్ కలెక్టర్ అజయ్ కుమార్ జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 27 మందికి 9,200/-వేల రూపాయలు జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 27, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 27 మందికి ? 9,200/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులుగా భూర్గోజు బాల బ్రహ్మం



**అక్షర విజేత కొండపాక** అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులుగా కొండపాక మండలానికి చెందిన బాల బ్రహ్మం రెండోసారి ఎన్నికయ్యాడు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం శ్రీ విశ్వకర్మ గాయత్రి దేవాలయంలో వైభవముగా జరిగినది

రాష్ట్ర అధ్యక్షులు రామడుగు నరసింహాచారి అధ్యక్షతన ప్రమాణ స్వీకారం ఉత్సవం జరిగింది పూరోహితులను ప్రభుత్వము ఆర్థికంగా ఆదుకోవాలని పింఛన్లు ఇండ్లు కట్టించి ఇవాలి అని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయులు కొత్తపల్లి బ్రహ్మాచారి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శీలవంచ కృష్ణ చారి

వేద పాఠశాల గురువు బల శంకర శాస్త్రి రాజశేఖర్ శాస్త్రి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తిరుమలచారి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సద్గుణ చారి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకరాచారి ఉపాధ్యక్షులు విష్ణు చారి బ్రహ్మాచారి దయాకర్ చారి వేంకటేశముచారి ఆంజనేయులు చారి శ్రీనివాస్ చారి నరసింహ చారి కృష్ణ మూర్తి చారి అధ్యక్షులకు జిల్లా కార్యవర్గానికి సన్మానం చేశారు

# శాంతియుతంగా... పెన్ డౌన్- చాక్ డౌన్... ధర్నా -గురుకుల పాఠశాల సమస్యల పరిష్కార దిశగా... శాంతియుత పోరాటం-





**అక్షర విజేత అదిలాబాద్ టౌన్ :**అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో శాంతియుత ధర్నా చేపట్టడం జరిగింది. ఈనెల 28వ తేదీన గురుకుల ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో హైదరాబాద్– మహా ధర్నాను అనుసారంగా ఆదిలాబాద్ కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అనిల్ కామ్డే, గోవర్ధన్ ఆధ్వర్యంలో శాంతియుతంగా పెన్ డౌన్– చాక్ డౌన్ ధర్నాను నిర్వహిస్తూ గిరిజన గురుకుల ఉపాధ్యాయుల, పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, మరియు పార్ట్ టైం ఉపాధ్యాయుల గత 20 సంవత్సరాలుగా రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు సమానంగా విధులు నిర్వహిస్తూ వారి గుర్తించిన వారే లేని పక్షంలో ఈరోజు రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు వారి ఆక్రందనని,మనోవేదనని ఈ వేదికగా శాంతియుతంగా వారితో కలిసి సంఘటితంగా పాఠశాల ఆవరణలో శాంతియుత ధర్నాలో పాల్గొనడం జరిగింది. సొసైటీ ఉపాధ్యాయ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని గురుకులాల పని వేళలను శాస్త్రీయంగా నిర్ణయించాలి, అన్ని సొసైటీలో గురుకులాలకు కామన్ స్టాఫ్ ప్యాటర్న్ ఏర్పాటు చేయాలి, గురుకుల ప్రిన్సిపాల్ లెక్చరర్ లకు గెజిటెడ్ హోదా కల్పించాలి, గురుకుల కళాశాలలో లైబ్రేరియన్ పోస్టులకు జూనియర్ లెక్చరర్స్ స్థాయికి అప్ గ్రేడ్ చేయాలి, ఏజెన్సీ ప్రాంతాల్లోని అన్ని గురుకుల పాఠశాలలకు ఎస్సీ ఏ ,హెచ్ఆర్ఏ చెల్లించాలి. ప్రతి గురుకులానికి అదనంగా ఒక ఏఎన్ఎం ను ఇవ్వాలి. ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా వేతనాలు చెల్లించాలని, డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని, కేర్ టేకర్లను నియమించాలని, పాఠశాల పని వేళలను ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అమలు చేయాలని, ప్రిన్సిపాల్ కి గెజిటెడ్ హోదా కల్పించాలని , 70:30 రేషియోలో పదోన్నతులు ఇవ్వాలని ,అన్ని గురుకులాలకు కలిపి కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం పాత పెన్షన్ స్కీమును అమలు చేయాలి, గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించి,మౌలిక వసతులను కల్పించాలని , కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, పార్ట్ టైమ్ఉద్యోగులకూ 12 నెలల తో కూడిన బేసిక్ పే ఇవ్వాలని... ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ల సమస్యలను తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఉపాధ్యాయ సంఘాలు తలపెట్టిన మహాధర్నా చలో హైదరాబాద్ లిమహాధర్నాలిపేరున హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుంది. కానీ మన పాఠశాల పరిధిలో మన వంతుగా మన యొక్క బాని వాణి వినిపిస్తూ... ప్రభుత్వ ఉత్తర్వులు అన్నింటిని యధాతతంగా అన్ని గురుకులల్లో అమలు చేయాలి. పై అన్ని డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేస్తూ ఈరోజు మనం శాంతియుతంగా ధర్నాను చేయడం జరుగుతుంది. తాత్కాలిక ఉపాధ్యాయులు సైతం ఈ ధర్నాకు శాంతియుతంగా మద్దతు తెలుపుతూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనీల్ కాండే, గోవర్ధన్, స్టార్ ఫిఫ్టీ కోఆర్డినేటర్ మారుతి శర్మ గురుకుల ఉపాధ్యాయ జేఏసీ నాయకులు రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నర్సింగరావు, ఉపాధ్యాయులు, శంకర్ సురేష్ బాలకృష్ణ, ఫణిందర్ గౌడ్, వెంకట స్వామి, యోగేష్ దీక్షిత్, ప్రకాష్ ,దేవేందర్, జహీద్, సతీష్, సంతోష్, వినోద్ రాజశేఖర్ రెడ్డి, చంద్రకాంత్, రాజశేఖర్, అనిల్, సుజాత,నర్మదా స్వరూప, సృజన, ప్రేమల, చందన బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆత్మీయ పరామర్శ...



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** శాయంపేట మండలం,మైలారం గ్రామంలో ఇటీవల మరణించిన సీనియర్ నాయకులు కీ.శే.దూదిపాల ఆదిరెడ్డి కుటుంబ సభ్యులను మరియు ఇదే గ్రామానికి చెందిన కీ.శే.సిరిపురం అనసూర్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ... వారి వెంట మండల మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి,పాక్స్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి,మాజీ ఎంపీటీసీ గడిపే విజయ విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ అరికెల ప్రసాద్,మాజీ (పిఎసిఎస్) చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి,ఉపసర్పంచ్ సునీత సాంబరెడ్డి,మండల నాయకులు మోతే సమ్మయ్య,చల్ల నరసింహ రెడ్డి,నూనె కిరణ్, మారపెల్లి మోహన్,ధైనంపల్లి కరుణ్ బాబు, కొమ్ముల శివ, కొమ్ముల విజయ్,కొమ్ముల సంతోష్,మారపెల్లి జీవన్ తదితరులు పాల్గొన్నారు...

## పంటకు ఎక్కువ దిగుబడిని ఇచ్చేది బెనివియా



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో శనివారం ఉదయం బెనివియా పని విధానం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.బెనివియా పని విధానం: ఎఫ్ఎంసీ కంపెనీ బెనివియా మందు అనేది మిర్చి లేదా ఇతర పంటలు మొక్కలు నాటిన రోజు నుంచి 25 రోజుల తర్వాత దీన్ని వాడాలి అప్పుడే దీని యొక్క పని విధానం ఎక్కువగా మోతాదులో మిర్చి పంట గుబురుగా ఎక్కువగా ఇస్తుంది. మళ్లీ 10 ,15 రోజులకు తర్వాత దీని పిచికారి చేయాలి పూత గన్పు విధానం ఎక్కువ మోతాదులో వస్తుంది. ఇది ఎరుపు, పురుగు నివారణకు ఎక్కువగా పనిచేస్తుందన్నారు. ఈ మందు కూరగాయ పంటల పై కూడా పిచికారి చేయవచ్చు దీని పనితనం ఎక్కువ మోతాదులో పనిచేస్తుందని రైతులకు అవగాహన సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంసీ కంపెనీ టి పి యం బిజినెస్ మేనేజర్ రాజశేఖర్ మండల బిజినెస్ అధికారులు శ్రీను సురేష్ సురేందర్ అనిల్ శివ

## మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ...

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి గారు కీ.శే బానోత్ కెవ్లా నాయక్ ఈ నెల 21వ తేదిన మరణించగా వారి స్వగ్రామం ఊకల్ మండలం,బాలాజీ నగర్ తండా గ్రామంలోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ని కలిసి పరామర్శించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ...



## ఓటరు జాబితా ప్రదర్శన



**అక్షర విజేత:చిగురుమామిడి:** చిగురుమామిడి మండలంలోని ఓటరు జాబితాను మండల కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల బోర్డులపై ప్రదర్శనకు ఉంచినట్లు ఎంపీడీవో ఖాజామోయినోద్దీన్ తెలిపారు. ఎన్నికల సంఘం, కలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు శనివారం జాబితాను ఎంపీడీఓ కార్యాలయం బోర్డుపై ప్రదర్శనకు ఉంచారు. ఈనెల 13న ఓటరు ముసాయిదా జాబితా రూపొందించామని, జాబితాను ప్రజాప్రతినిధులకు పంపించామని, వారి సూచనలు, అభ్యంతరాలు తీసుకుని తుది జాబితాను తయారు చేశామని పేర్కొన్నారు.

# సకాలంలో రుణం చెల్లించండి..

**- పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి**

**-కొత్తగా రూ.4.33 కోట్ల రుణాలు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** స్వల్పకాలిక రుణాలను నిర్ణీత వ్యవధిలో చెల్లిం చాలని పీఏసీఎస్ చైర్మన్ పట్లొల్ల అంజి రెడ్డి సూచించారు. పాత రుణాలు చెల్లిస్తేనే కొత్త రుణాలకు అవ కాశం ఉంటుందని, తద్వారా బ్యాంకు అభ్యున్నతికి దోహదపడిన వారమవుతామని పేర్కొన్నారు. మేకవనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం చైర్మన్ అంజి రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .సంఘం నుంచి ప్రభుత్వానికి 1290 రైతుల వివరాలు 10.60 కోట్లు పంపగా 665 రైతులకు రుణ మాఫీ అయ్యిందని మిగితా 625 మంది రైతులకు 4.76 కోట్లు రావాల్సి ఉన్నదని తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను రైతులకు రూ.3.00 కోట్ల కొత్త రుణాలను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కాగా ప్రతి రైతు కేవైసీఅప్డేషన్ చేసుకోవాలని తెలిపారు

**గిడ్డంగి నిర్మాణం..**

పీఏసీఎస్ పాలకవర్గం తీసుకున్న చొరవతో ప్రభుత్వం అమ్రేదిఖుర్దు గ్రామం లో 1.04 ఎకరాల భూమిని కేటాయించింది అని తెలియచేసినారు

ఈ స్థలంలో ధాన్యం నిల్వకు గిడ్డంగితో పాటు.. అందరికీ అన్నీ విధాలుగా ఉపయోగపడే విధంగా నిర్మించాలని పాలకవర్గం తీర్మానించినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమం లో ప్రాంతీయ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ నారాయణ్ రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు బొబ్బిలి వినయ్ కుమార్, డైరెక్టర్ టేకులపల్లి రాజు,బోయిని శేకర్, సాం రెడ్డి, లంబాడీ బాన్య,పోచమ్మ, సువర్ణ,సుదర్శన్ రెడ్డి,బగయ్య,గోపాలరెడ్డి, మల్లయ్య,పార్వతమ్మ తదితర రైతులు,సంఘం సెక్రటరీ బాలకృష్ణ స్టాఫ్ అసిస్టెంట్ మొహమ్మద్ జహంగీర్, యాదయ్య,కృష్ణ పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ ఇసుక రవాణా

- **గ్రామస్తులు అడ్డుకున్న ఫలితం శూన్యం**
- **సహకరిస్తున్న దెవరు..?**
- **చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**
- **అధికారుల,నాయకుల అండదండలతోనే అక్రమ ఇసుక రవాణా అని ఆరోపణలు**

**అక్షర విజేత మరిపెడ:-** డోర్నకల్ నియోజకవర్గం లో అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్నది దెవరు..?మామూల్ల మత్తులో అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పలుమార్లు పత్రికల్లో వార్త కథనాలు వస్తున్న కూడా ఉన్నతాధికారులకు ఎవరి మామూలు వారికి అందజేస్తే ఇసుక మాఫియాకు మద్దతు పలుకుతున్నట్లు తెలుస్తుంది. కళ్ళ ముందే అక్రమ రవాణా జరుగుతున్న ఉన్నతాధికారులు సైతం స్పందించకపోవడం వల్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ... పై అధికారులకు కూడా గట్టిగానే మామూళ్లు ముట్టుతున్నాయని మండలంలోని పలుచోట్ల గుసగుసలు బలంగా వినిపిస్తున్నాయి అని ఆరోపణలు.

**గ్రామస్తులు అడ్డుకున్న ఫలితం శూన్యం**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ఇసుక అక్రమ దందా యథేచ్చగా కొనసాగుతుంది.నిబంధనలు బేఖాతరు చేస్తూ మూలమర్రి తండ పాలేరు వాగు నుంచి ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలించి దండిగానే సొమ్ము చేసుకుంటున్న కూడా పట్టించుకోవలసిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.కొద్ది రోజుల క్రితం ఇసుక ట్రాక్టర్లను గ్రామస్తులు అడ్డుకున్న ఫలితం లేదని,రెవెన్యూ అధికారులకు తెలియజేసిన చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉండడం పై అంతర్యం ఏమిటో ప్రజలకు తెలియడం లేదన్నారు.. మా గోడుని ఎవరికి చెప్పుకోవాలని అర్థం కాని పరిస్థితి లో ఆకేరు వాగు ఒడ్డున ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ**

మూలమరి తండా పంచాయితీ కార్యదర్శిని అక్రమ ఇసుక రవాణా పై వివరణ కోరగా రెండు రోజుల క్రితమే మరిపెడ మండల ఎమ్మార్వో కు తెలియజేసినట్టు తెలిపారు.అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని అంటున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుంది. స్పెషల్ టీచర్ సునీత...



**గోపాలపురం మండలం అక్షర విజేత,** రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ సునీత సూచించారు. శనివారం మండలంలోని చిట్యాల గ్రామంలో ప్రత్యేక అవసరాలు గల కోసం. ప్రత్యేక డ్రీవ్ నిర్వహించారు. మండలం చిట్యాల హ్యాపీ టేషన్ పరిధిలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలపై, అక్షర విజేత చిన్న పై,, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ సునీత ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సునీత టీచర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల గల పిల్లలు కు ప్రస్తుతం కాలంలో ప్రభుత్వము ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని, వీటికి యంత్రాలు, వీల్ చైర్లు, కృత్రిమ అవయవాలు, ట్యాబ్ వివిధ రకాల అలవలేషన్స్, స్కాలర్షిప్ వదలకుండా సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యాల బంగారు భవిష్యత్తుకు బాటలో వేయాలని అన్నారు. వీరు శరీరకంగా బలహీనంగా ఉన్నప్పటికీ మనసికంగా ఎంతో ప్రతిభ కలిగి ఉంటారని, నేటి కాలంలో మీరు అనేక రంగంలో అన్నింటిలోనూ ముందుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ నాగరాజ్

## స్వచ్ఛతా హి సేవలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య సేవకులకు హెల్త్ క్యాంప్..

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా అనునిత్యం శ్రమిస్తున్న పారిశుద్ధ్య సేవకులు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. శనివారం చైర్ పర్సన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య సేవకులకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహమ్మద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎస్ఐ ఏసు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రైవేటు ఆసుపత్రిలో పసికందు మృతి...

# వైద్యుల కారణమంటున్న కుటుంబ సభ్యులు.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** బైంసా పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పసికందు మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. కుటుంబీకులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కుబీర్ మండలంలోని రాజురా గ్రామానికి చెందిన ఆనంద అనే గర్భిణీ నీ గత రెండు రోజుల క్రితం పురిటి నొప్పులతో బైంసా పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకురాగా, అదే రోజు పండంటి ఆడపిల్లను ప్రసవించిందనీ, బరువు తక్కువగా ఉండడంతో ఎన్.ఐ.సి.యు లో ఉంచారనీ, శనివారం ఉదయం శిశువు శరీరం నీలం రంగులోకి మారి తీవ్ర అస్వస్థతకు గురి కాగా, దీంతో వైద్యుడు కాపాడే ప్రయత్నం చేసి, పరిస్థితి విషమించడంతో శిశువు మృతి చెందిందని వాపోయారు. శిశువు మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.శిశువు మృతి కి డాక్టర్ తో పాటు వైద్య సిబ్బంది కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిశువు మృతిపై డాక్టర్ ని వివరణ కోరగా.. సాధారణంగా శిశువును పడుకోబెట్టి పాలు తాగించడం ద్వారా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటాయని, మిల్క్ ఆస్పిరేషన్ వల్లనే శిశువు మృతి చెందినట్లు వైద్యుడు పేర్కొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో పోషణ్ అభియాన్ కార్యక్రమం

**- సెప్టెంబర్ 1-30 వరకు పోషణ మహోత్సవాలు.**

**- నేటి సుపోషిత కిశోర బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలు.**



**అక్షర విజేత, మహాదేవపూర్:** భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటి పల్లి గ్రామంలోని మేడిగడ్డ అంగన్వాడి సెంటర్లో సిడిపిఓ రాధిక సూపర్వైజర్ రమ ఆదేశాల మేరకు అంగన్వాడి టీచర్ శ్రీకళ పోషణమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.సెప్టెంబర్ 1 నుండి 30 వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి టీచర్ శ్రీకళ మాట్లాడుతూ సంపూర్ణ పోషకాహారాన్ని, ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా పోషణ్ అభియాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పోషణ లోపం లేకుండా ఉండే గ్రామాలే అంగన్వాడీల లక్ష్యం అని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు తీసుకోవాలని, అలా తీసుకున్నప్పుడే బాలింతలు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారన్నారు. గ్రోత్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పిల్లల బరువులను తీయడం, అలాగే వయసుకు తగిన బరువు..ఎత్తుకు తగిన బరువు లేని వారిని గుర్తించి తీవ్ర పోషణ లోపంతో కూడిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో బాలాంతం ప్లేస్ ఇచ్చి గృహ సందర్శన ద్వారా పిల్లలకు, వారి తల్లులకు సరైన పోషకాహారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . అంతేకాకుండా సంపూర్ణ పోషకాహారాన్ని లక్ష్యంగా చేసుకుని పిల్లలు గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడానికి భారత ప్రభుత్వ ప్రధాన కార్యక్రమంగా పోషణ్ అభియాన్ మార్చి 2018లో ప్రారంభించారు .అని తెలియజేశారు దేశంలోని వ్యాధి మరియు పోషకాహార లోపానికి ఆరోగ్యం మరియు రోగనిరోధక శక్తిని పెంపొందించే పద్ధతులను అభివృద్ధి చేయడంపై పునరుద్ధరణతో పోషకాహార కంటెంట్ డెలివరీ ఔట్రీచ్ మరియు ఫలితాన్ని బలోపేతం చేయడానికి సమగ్రమైన ఏకీకృత వ్యూహాన్ని అమలు చేయడం లక్ష్యమని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి సెంటర్లో పిల్లలకు ఆటపాటలతో విద్యను అభ్యసించడం ద్వారా పిల్లలు మేధావికాసం పెంపొందుతుందని తెలియజేశారు అనంతరం . హ్యాండ్ శానిటైజేషన్కు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీకళ. ఏఎన్ఎం సుజాత. ఆశ వర్కర్ సుజాత . పంచాయతీ కార్యదర్శి మహేష్. ఆయా గాయత్రి .గర్భిణీ స్త్రీలు .బాలింతలు .పిల్లలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టులో మహిళలే అధికం..

**-ఓటర్ లిస్ట్ విడుదల చేసిన మండల అభివృద్ధి అధికారులు.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** స్థానిక సంస్థల ఎన్నికల కోసం రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో మహిళలే అధికంగా ఉన్నారని కేశంపేట మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో గెలుపోటములను మహిళా ఓటర్లే శాసించే అవకాశముందని.శనివారం కేశంపేట మండలానికి చెందిన ఓటర్ల జాబితాను ప్రకటించారు.ఇందులో భాగంగా మండలంలోని మొత్తం 29 గ్రామపంచాయతీలకు గాను, 260 వార్డులలో 35,862 ఓటర్ లిస్టులో ప్రచురించడం జరిగిందన్నారు.అధికారులు వెల్లడించిన జాబితా ప్రకారం.పురుష ఓటర్లు-17848, స్త్రీలు-18013, ట్రాన్స్ జెండర్-01,మొత్తంగా 35862, ఓటర్లు ఉన్నారని మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటన పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఓటర్ల జాబితాలను అన్ని గ్రామ పంచాయతీలలో గోడలపై అతికించాలని సూచించారు...

# అరుబయటే స్నానాలు..రోడ్డుపై మురుగు నీరు.

**-అపరిశుభ్ర వాతావరణంలో బాయ్స్ హాస్టల్.**

**-అవస్థలు పడుతున్న విద్యార్థులు.**

**-దోమల స్వైర విహారం.**

**-అధ్వానంగా మరుగుదొడ్లు.**

**-రోగాల బారిన చిన్నారులు**

**-పట్టించుకోని అధికారులు.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** అధికారులు తనిఖీలు చేయకనో లేక నాయకులు పట్టించుకోకనో గాని కొన్ని వసతి గృహలలో రోజురోజుకు దిగజారిపోతున్నాయి.ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లు,పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కొరవడటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.తాగునీరు కరువు,ఆహారంలో నాణ్యత ఉండదు, దోమల నివారణ చర్యలు శూన్యం, వంటగదులు శుభ్రంగా లేక అక్కడి విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. వీటన్నింటినీ మేలవింపు చేసి చూస్తే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు,ఆరోగ్య భద్రత వంటి అంశాలు కొరవడిందని చెప్పకనే చెప్పవచ్చు.ఇక వివరాల్లోకి వెళితే... షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడ మండలంలోని ఇంద్రానగర్ వద్ద ఉన్న బాయ్స్ హాస్టల్ లో పరిస్థితి ఇది.ఇక్కడ ఉన్న హాస్టల్ లో సుమారు 300మంది విద్యార్థులు ఉండటంతో పాటు కనీస మౌళిక వసతులు కరువయ్యాయి. ప్రతిరోజు విద్యార్థులు ఆరుబయటే స్నానాలు చేస్తున్నడంతో,నీరు మొత్తం రోడ్డుపైకి రావడంతో కాలనీవాసులకు అనేక ఇబ్బందులకు అడుగుతున్నాయని ఆగ్రహం చెందుతున్నారు. మరి ఇంత జరుగుతున్నా గాని సంబంధిత అధికారులు పరిశీలించకపోవడం ,నాయకులు గానీ స్పందించకపోవడం అటువైపు చూడకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.మరి విద్యార్థులు బాగా చదువుకోవాలి,బాగా ఎదగాలి అంటే ఇలాంటి వాతావరణంలో,కలుషితమైన ఉండి ఎలా చదువుకుంటారు,ఎలా ఎదుగుతారని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు,ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి. మరి ఇకనైనా సంబంధిత అధికారులు హాస్టల్లో తనిఖీ చేసి, విద్యార్థులకు కనీస వసతులు కల్పిస్తారా లేదో చూడాలి మరి...

# నేషనల్ గ్రీన్ క్రాప్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం

**-రాష్ట్ర కోఆర్డినేటర్ రాజశేఖర్...**



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లాలో జిల్లాస్థాయి ట్యూబ్ లైట్ మేకింగ్,కంపోజ్ ఫిట్ సేంద్రియ ఎరువు తయారు చేయడం ట్యూబ్ లైట్ ను ఎలా తయారు చేయాలి అనే విధానంపై పిల్లలకు శిక్షణ శిబిరం వర్క్ షాప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని బాయ్స్ హై స్కూల్ మెదక్ ఆవరణ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజశేఖర్ జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ నూకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 55 పాఠశాలల నుంచి విద్యార్థులు 55 మంది ఉపాధ్యాయులు 150 మంది విద్యార్థులు పాల్గొని వారి ప్రావీణ్యత చూపించారు.కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఎంఈఓ నీలకంఠం విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేశారు ఎంఈఓ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలో వారి వారి ప్రావీణ్యతను వెలికి తీయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ మహాజన సభ



**అక్షరవిజేత,గాంధారి:** గాంధారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా %DCCB & IDCMS డైరెక్టర్ పెద్దబూరి సాయికుమార్ అధ్యక్షతన సహకార సంఘ ఆవరణలో మహాజన సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమములో చైర్మన్ మాట్లాడుతు రైతులు తీసుకున్న అప్పులు సకలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు, త్వరలోనే సంఘ పరిధిలో ఉన్నా నేరల్ మరియు పెట్ సంగెం గ్రామలలో గోదాం నిర్మాణ పనులు ప్రారంభం చేస్తామని చెప్పరు,తర్వత సొసైటీ CEO సాయిలు సొసైటీ యొక్క వర్షిక లావధేవిలు చదివి వినిపించారు ఈ కార్యక్రమములో సొసైటీ వైస్ చైర్మన్ ఉదల్ సింగ్ సొసైటీ డైరెక్టర్లు ధోల్లు సాయిలు ,గాండ్ల లక్ష్మణ్ ,రొడ్డ అశోక్ రెడ్డి ఆర్ల శివాజీ రావు వజీర్ సవితా బాయి ముకుంద్ రావు ,గొల్ల హర్జయ్య ,పయ్యల జనార్ధన్ ,గోవింద్ గణపతి రావు గాంధారి తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ , AMC చైర్మన్ బండారి పరమేష్ , రైతులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ విడుదల చేసిన అధికారులు.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** శనివారం ఫరూక్ నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మరియు 47 గ్రామపంచాయతీలకు చెందిన ఓటర్ లిస్టు ఫైనల్ ను ప్రజలకు తెలిసేలా చేయడం జరిగిందని మండల అధికారులు మీడియాకు తెలిపారు...

# మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ కు పితృ వియోగం

**-పరామర్శించిన బాల్య మిత్రులు**



**అక్షర విజేత నర్సింహులపేట** నర్సింహులపేట మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు రామన్న గూడెం గ్రామానికి చెందిన మహబూబ్ ఖాన్ తండ్రి అనారోగ్యం తో మరణించగా మహబూబ్ ఖాన్ బాల్య మిత్రులు 1987-88 టెన్త్ బ్యాచ్ చెందిన గౌని ఉపేందర్, జినుకల వెంకట్రాం నర్సయ్య, ఈరగాని ముత్తయ్య, కొండ చిన్న వెంకన్న, అల్లిపురపు శ్రీనివాస్ రెడ్డి, చక్రధర్, మాణిక్యం, కృష్ణయ్య మరియు పొన్నం సురేష్ తదితరులు మహబూబ్ ఖాన్ ఇంటికి వెళ్ళి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమం లో వారితో పాటుస్థానిక ఎస్. ఐ యం సురేష్, కాంగ్రెస్ బ్లాక్ సమితి అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుండగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు



అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో రూ. 2.30 కోట్లతో నూతన జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ , స్థానిక మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,నాయకులు,అధికారులు పాల్గొన్నారు..

## జోనల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



అక్షరవిజేత శేరిలింగంపల్లి . శేరిలింగంపల్లి జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ , మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి లతోకలసి మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నియోజకవర్గంలోని తదితర డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అందుకు జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించి పనులు పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని శనివారం నాడు తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా నిజాంసాగర్ మండల కేంద్రంలోని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి,పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, స్థానిక మండల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

అనంతరం అచ్చంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సమీక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలిన..

**-సిడియస్ కొరకు స్థల పరిశీలన**

**-సదరన్ సర్టిఫికెట్ల అక్రమాలపై విచారణకు ఆదేశం**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి జిల్లా కలెక్టర్ శనివారం నాకస్మికంగా సందర్శించారు. ఓపి రిజిస్టర్ను, ఎఎంసి వార్డులను కలెక్టర్ పరిశీలించారు. టీ హబ్ పరిశీలించి సిబ్బంది వివరాలు రక్త పరీక్షలు కేంద్రాన్ని రేడియాలజీ అల్ట్రా స్కాన్ రోజుకు ఎన్ని జరుగుచున్నవో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు సెంట్రల్ డ్రగ్ స్టోర్ కొరకు స్థలాన్ని పరిశీలించారు త్వరలో సూర్యాపేటలో కూడా సెంట్రల్ ట్రక్ షోరూం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు సదరన్ క్యాంప్ సర్టిఫికెట్ల విషయంలో పలు ఆరోపణలు వస్తున్నాయని ఇట్టి అక్రమాలపై విచారణకు ఆదేశించినట్టు కలెక్టర్ తెలిపారు సదరన్ క్యాంపు నిర్వహణ సర్టిఫికెట్ల జారీ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎమ్మెల్సీ కోదండరాంకి వినతి పత్రం అందజేసిన పి డి ఎస్ యు నాయకులు

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జై గార్డెన్ లో టీజేఎస్ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్సీ కోదండరాం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజు రీ మెంబర్స్ మెంట్ సుమారు రూ. 8300 కోట్ల బకాయిలను ఉన్నాయని దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వడిగ్రీ,మహిళా డిగ్రీ, యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలి,ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయాలను తెలియజేయుటకు చొరవ చూపాలని పి డి ఎస్ యు ప్రతినిధి బృందం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పిడిఎసు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పిడిఎసు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## కేశవ నగర్, గౌలిదొడ్డి లో సీ.సీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



అక్షరవిజేత శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ కేశవనగర్ మరియు గౌలిదొడ్డి లో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సిసిరోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్ కు వారు సూచించారు.డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు భిక్షపతి, శేఖర్,బాలకృష్ణ, హనుమంతు, గణేష్,సుమన్ ప్రసాద్,శ్రీను, రాజు,గోవింద,నగేష్, ఆనంద్, సుధాకర్ ,బాలయ్య, యాదయ్య ,ఎల్లమ్మ, పద్మ,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహా ప్రసాదం మా నమ్మకం కల్తీ చేసిన వారు నాయకుడైన, ఉద్యోగస్తుడైన శిక్ష పడాల్సిందే

అక్షర విజేత శేరిలింగంపల్లి . శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ గుడిలో భక్తులు సమావేశమును ఏర్పాటు చేశారు. తిరుమల తిరుపతి లో మహా ప్రసాదమైనటువంటి లడ్డు కల్తీ జరిగినందుకు శనివారం రోజు ఆంజనేయస్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి నామస్మరణ చేస్తూ క్షమపూర్వక పూజా కార్యక్రమం మరియు సాంఘిక నిరసన కార్యక్రమాలు జరుపబడ్డాయి ఈ సందర్భంగా

కమిటీ వారు మాట్లాడుతూ. తిరుపతిలో లడ్డు కల్తీ జరిగినందువలన మేము నిరసన కార్యక్రమం తెలిపామని హిందూ సమాజం మొత్తం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్ని గుడిలలో కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారని . అరికట్టే విధంగా ప్రభుత్వాలు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో టి.రామకృష్ణ, బి రాజు పంతులు, శ్రీనివాస చారి, ఎ. సత్తి బాబు, శ్రీనివాస్, రూపా రెడ్డి , ఎ. లక్ష్మి టి.రాజేశ్వరి గాయత్రి ,భాగ్యలక్ష్మి, జి. లక్ష్మణ్ రెడ్డి, గోపాల కృష్ణ, డి రాజు, ఎ. పవన్ కుమార్, సూరజ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీలో తాజా ఓటరు జాబితా విడుదల



తిరుమలాయపాలెం అక్షర విజేత తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలో వేగంగా ఎన్నికల వాతావరణం నెలకొంది రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం తిరుమలాయపాలెం మండలంలోని 40 గ్రామపంచాయతీలలో వార్డుల వారిగా గ్రామపంచాయతీ ఎలక్ట్రోరల్ రోల్స్ తుది జాబితాను శనివారం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు మండల పరిధిలో ని అన్ని గ్రామపంచాయతీలో ప్రధాన కూడల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించారు.ఈ ఓటరు జాబితా తిరుమలాయపాలెం మండలంలో మండలంలో మొత్తం 49.780 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 24.075 ఉండగా స్త్రీలు 25.705 మంది ఉన్నారు.మండలంలో పురుషుల కంటే మహిళ ఓటర్లు అధికంగా ఉన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్స్ తో కలిపి తుది జాబుతాను అతి త్వరలో విడుదల చేస్తుందని ప్రస్తుతం ఉన్న జాబితాను కలెక్టర్ గారి ఆదేశాల మేరకు విడుదల చేశామని అధికారులు తెలిపారు. ప్రతి పంచాయితీలో ఆయా గ్రామాల పంచాయితి కార్యదర్శిలు నూతన తుది ఓటరు జాబితాను ప్రదర్శించారు.

### ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ అందించడంలో

## అలసత్వం వహిస్తున్నారని పెన్షన్ దారుల ఆవేదన



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి కుబీర్ మండలంలోని హల్దా గ్రామం లో పెన్షన్ పంపిణీ లో కార్యదర్శి ఆలసత్వం పెన్షన్ పంపిణీలో నిరక్షిరణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నెల నెల అందించే ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షన్ ధారు నడవలేని స్థితిలో ఉన్న వారికి నేరుగా ఇంటికి వెళ్లి పెన్షన్ అందించాలని ప్రభుత్వ ఆదేశాలను ఉన్న తుంగలోతొక్కుతున్న పంచాయతీ సెక్రటరీ పంచాయతీ కార్యాలయం ఎదుట పడి ఉన్న వృద్ధురాలు పడిగాపులు కాస్తున్న అర్హులైన పెన్షన్ దారులు అందుబాటులో ఉండని పంచాయతీ సెక్రటరీ చారవణి ద్వారా సెక్రటరీకి వివరణ కోరగా ప్రస్తుతానికి అందుబాటులో లేని విషయం వాస్తవమని సోమవారం నాడు తంబు పెట్టి వృద్ధుల ఇంటికి పెన్షన్ అందిస్తానని సెక్రటరీ సమాధానం ఇచ్చారు. సమయానికి పెన్షన్ అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని గ్రామ పెన్షన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందించే పెన్షన్ సమయానికి అందిస్తే కష్టసుఖాల్లో ఆ డబ్బులు పనికొస్తాయని పెన్షన్ దారులు కోరుకుంటున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని పెన్షన్ దారులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు.

**-దేశం,ధర్మ, అభివృద్ధి వైపు నిలపడంటం మనందరి బాధ్యత.**

**-బీజేవై ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వాలకు పిలుపు.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** దేశం,ధర్మ, అభివృద్ధి వైపు నిలపడంటం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు బీజేవైఎం. అసెంబ్లీ కన్వీనర్, తలకొండపల్లి మండలం మాజీ డిప్యూటీ సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్..బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమాల్లో భాగంగా శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగిందని మీడియా కు తెలిపారు.బీజేపీ నాయకులు తప్పక ప్రతి ఒక్కరు 100 క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయాలని పిలుపునిచ్చారు.నేటితో బీజేపీ క్రియాశీలక 100 సభ్యత్వాలు ధాటి 215 సభ్యత్వాలు నమోదు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.సభ్యత్వం అడిగిన ప్రతి వ్యక్తి బీజేపీలో చేరి,సభ్యత్వం తీసుకోవడం మాకు గర్వకారణమన్నారు. మేమంతా దేశం కోసం మోడీ వెంబటి ఉంటామంటున్నారు.ఈ కార్యక్రమంలో సత్యం చారి,నరేష్, రాము,శివ,గిరి,మహేష్,సుధాకర్, మధు,గిరిధర్ పాల్గొన్నారు.

# యువత భగత్ సింగ్ ఆదర్శాలను ఉనికిపుచ్చుకోవాలి

**-ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి నివాళి**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో యుటిఎఫ్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నర్సింలు మాట్లాడుతూ,,,భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్య కోసం అతి చిన్న 23 సంవత్సరాల వయ్సులోనే ఉరి తీయ బడ్డాడు.భగత్ సింగ్ అని ఆయన పోరాట స్పూర్తిని తీసుకొని ప్రస్తుత యువత పోరాట పటిమను కొనసాగించాలని పిలుపు నివ్వడం జరిగింది.బ్రిటిష్ వారు తీసుకొచ్చిన పబ్లిక్ సేఫ్టీ చట్టాలకు వ్యతిరేకంగా పొగ బాంబ్ వేసి ఎర్రని కరపత్రాలు పంచడం జరిగింది.అనంతరం అరెస్టు కాబడి జైలు జీవితం గడిపి చివరకు 1931 మార్చి 23న భగత్ సింగ్ తో పాటు రాజ్ గురు,సుఖ్ దేవ్ లు ఉరి తీయ బడ్డారని తెలిపారు.జలియన్ వాలాబాగ్ లో మైకేల్ డయ్యర్ దురంతం వలన భారతీయులు 1300 మంది చనిపోవడం,సైమన్ గో బ్యాక్ సమయంలో లాఠీ చార్జీ జరిగి అనంతరం లాలా లాజపతి రాయ్ మరణించడం జరిగింది. అందుకు ప్రతీకారంగా సాండర్స్ ను చంపడం జరిగింది. భగత్ సింగ్ ను అంతర్జాతీయ రచయితలు టాల్ స్టాయి,మాక్సిం గోర్కీ,రచనలు రష్యన్ సాహిత్యం చాలా ప్రభావితం చూపాయని తెలిపారు. వారి త్యాగాలు మరువలేనివి,వారి పోరాట పటిమ మనకు అందరికీ స్పూర్తిదాయకం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మనోహర్,జిల్లా నాయకులు కుర్మయ్య,సుధాకర్ రెడ్డి,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, ప్రజా సంఘాల నాయకులు పద్మారెడ్డి ఎస్ టి యు జిల్లా నాయకులు ప్రదీప్ కుమార్,టి జి ఎస్ జిల్లా నాయకులు తావుర్యా నాయక్,టీఎస్ యుటి ఎఫ్ అధ్యక్షులు చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి బాలయ్య,నాయకులు కృష్ణయ్య,సత్యం,నర్సింలు,కృష్ణ, శివ రాములు పాల్గొన్నారు...

# పెంపుడు కుక్కల రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** శనివారం పట్టణంలోని తాళ్లగడ్డ ఏరియాలో గల ప్రాంతీయ పశువైద్యశాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెంపుడు జంతువుల పట్ల ప్రేమను కలిగి ఉండాలని ,సూర్యాపేట మున్సిపాలిటీలో ఉన్న పెంపుడు కుక్కల యజమానులు తమ పెంపుడు కుక్కలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు. దీనికిగాను సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ జిల్లా పశుసంవర్ధక వైద్యాధికారి రిజిస్ట్రేషన్ కొరకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. రాబిస్ వ్యాధి అనేది చాలా ప్రాణాంతకమైన వ్యాధి దీనికి నివారణ తప్ప చికిత్స లేదని కావున పెంపుడు జంతువులు యజమానులు అందరూ ఈ విషయాన్ని గమనించి తమ పెంపుడు జంతువులకు విధిగా ర్యాబిష్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాల్సిందిగా కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా 440 పెంపుడు కుక్కలకు ఉచితంగా రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయబడ్డాయని, కుక్క కాటుక గురైనప్పుడు ఆ గాయాన్ని పంపు నీటి ద్వారా 15 నిమిషాలు సబ్బుతో గాయాన్ని కలిగినట్లయితే ఈ వైరస్ యొక్క తీవ్రత తగ్గుతుందని, దీనితో పాటుగా 0, 3,7,14,28 వ రోజున విధిగా రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించినట్లయితే ఈ వ్యాధి భారీ నుండి తప్పించుకోవచ్చని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక అధికారి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల డాక్టర్ జానయ్య, డాక్టర్ వెంకన్న ,డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సంతోష్ ,డాక్టర్ నాగేంద్ర మరియు పశువైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి కలెక్టర్ అభిలాష అభినవ్.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** లక్ష్మణచందా మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంట గదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనాన్ని అందించాలని, వంటకు నాణ్యమైన వస్తువులు, కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని రుచి చూశారు. గణితం సబ్జెక్టును విద్యార్థులకు బోధించి, సబ్జెక్టులో గల మెలుకువలను విద్యార్థులకు నేర్పించారు. సౌర కుటుంబం గురించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ లు, విద్యార్థుల వసతి గదులను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులంతా వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, పరిసరాల పరిశుభ్రతకై ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. రోజూ వారి జీవన విధానంలో సరైన సమయ పాలనను పాటించాలన్నారు. జీవితంలో విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ జానకి, లక్ష్మణచందా ఎంపీడీవో రాధ,ఎంపీఓ అమీర్ ఖాన్, సలోమి కరుణ, ఎఫ్ఏఓ పద్మ, ప్రధానోపాధ్యాయులు నవిత, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మ కథను వెలికి తీయడానికి మేళాలు దోహదపడతాయి..

**-మండల విద్యాధికారి వెంకటేశం.**



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి విద్య వైజ్ఞానిక మేళాలు ఎంతో తోలుపడతాయని మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు.. శనివారం పెద్ద శంకర్పేటలోని మంత్రి పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులు ప్రదర్శించిన మేళాను ఆయన పరిశీలించారు.. గ్రామీణ ప్రాంతాల్లో దాగివున్న విద్యార్థుల్లోని సమర్థాన్ని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహత పాడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మంథని పాఠశాల కరస్పాండెంట్. ప్రిన్సిపల్ నాగనాథరావు. వినోద్.. సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో భగత్ సింగ్ జయంతి వేడుకలు...



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట మండలం బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. మండల బిజెపి నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. స్వాతంత్ర సంగ్రామంలో చిన్న వయసులోని స్వాతంత్రం కోసం భగత్ సింగ్ ప్రాణాలు అర్పించాడని.. ఆయన చేసిన త్యాగం మరువలేనిది అని వారి పేర్కొన్నారు.. యువత ప్రజలు భగత్ సింగ్ బాటలో పయనించాలని భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రవణ్ కుమార్.. మంగలి కృష్ణ సుభాష్. బుగుడాల కృష్ణ.. శ్రీహరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ రెడ్డి



**అక్షర విజేత, రాయపోల్ :** రాయపోల్ మండల విద్యాధికారిగా నిమితులైన రాంసాగర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం. సత్యనారాయణరెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు అంజిరెడ్డి, నాగరాజు, హన్మంతరెడ్డి, సీఆర్పీలు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల వేటగాళ్లను అరెస్టు చేసిన పోలీసులు



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** అడవి కుందేళ్లు, కంజు పిట్టలను వేటాడుతున్న వేటగాళ్లను అరెస్టు చేసిన ఘటన నిర్మల్ పట్టణంలో అరెస్టు చేయడం జరిగింది. ఎఫ్ ఆర్ ఓ రామకృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ పరిధిలోని అటవీ ప్రాంతంలో కుందేళ్లను, కంజు పిట్టలను వేటాడుతున్న నిందితులను పట్టుకొని 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వన్యప్రాణులను వేటాడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ రామకృష్ణారావు హెచ్చరించారు.

# అత్యాచారం కేసులో నిందితుడి రిమాండ్ గ్రామీణ సీఐ నైలు.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి. కుబీర్ మండల పరిధిలోని వివాహితపై అత్యాచారానికి పాల్పడిన నిందితున్ని అరెస్ట్ చేసినట్లు శనివారం సీఐ నైలు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం ఈ నెల 26న కుబీర్ మండలంలోని ఓ గ్రామంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న వివాహితపై అదే గ్రామానికి చెందిన జాదవ్ సాహెబ్ రావు అత్యాచారం చేసి పారిపోయాడు. బాధితురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితున్ని అరెస్ట్ చేసి డిమాండ్ కు పంపినట్లు సీఐ నైలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ వైద్యులతో ప్రైవేట్ దవాఖానాలు.. పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి ఖానాపూర్ పట్టణంలోని తిరుమల పిల్లల జనరల్ హాస్పిటల్ లో ఎంబీబీఎస్ పూర్తి కానీ వారిని నియమించి ఆస్పత్రిని నిర్వహిస్తున్నారు. పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన సిరిపురం మల్లవ్వ అనారోగ్యంతో ఆస్పత్రికి వెళ్లగా అధిక బిల్లులు వేశారని కుటుంబ సభ్యులకు తెలిపారు. శుక్రవారం రోజున కుటుంబ సభ్యులు హాస్పిటల్ వెళ్లి యాజమాన్యాన్ని ఎందుకు అధిక బిల్లు వసూలు చేస్తున్నారని నిలదీశారు. ఆసుపత్రికి చేరుకున్న పట్టణ వాసులు ఆసుపత్రికి అనుమతి ఉందా, వైద్యులు సరైన వైద్యుల అని ప్రశ్నించగా ఆసుపత్రి యజమాని వైద్యులకు ఇంకా ఎంబీబీఎస్ పూర్తి కాలేదని, ఆసుపత్రికి అనుమతి కూడా తీసుకోలేదని ఆసుపత్రి యజమాని తెలపడంతో అవక్కైరు. కాలనీవాసులు, కుటుంబ సభ్యులు గొడవకు దిగి ప్రజల ప్రాణాలతో ,సంబంధిత అధికారుల నిర్లక్ష్య ధోరణి కొట్టొచ్చినట్లు కనబడుతుందని స్థానిక ప్రజలు మండిపడ్డారు. అనంతరం అనుమతి లేని ఆస్పత్రిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి.. అనుమతులు లేకుండా ప్రయివేటు ఆసుపత్రిలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని నిర్మల్ జిల్లా వైద్య అధికారి రాజేందర్ అన్నారు. ఖానాపూర్ పట్టణంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న తిరుమల పిల్లల హాస్పిటల్ ను శుక్రవారం రోజున తనిఖీ చేశారు. హాస్పిటల్ కి ప్రభుత్వ అనుమతులు లేవని రెండు రోజుల్లో అనుమతులు తీసుకోకుండా ఉంటే ఆసుపత్రి ని సీజ్ వేస్తామని తెలిపారు. అర్హత లేని వైద్యులతో ఆసుపత్రిని నియమించారని తెలిపారు. వారిపై తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య అధికారి తెలిపారు.

# జోరుగా... మట్టిదందా

**-యధేచ్ఛగా అక్రమ తవ్వకాలు..పట్టించుకోని అధికారులు..**

**-ఏటా ఇదే తంతు.. అక్రమాలకు అడ్డేది. -ఆనవాళ్లు కోల్పోయిన పాఠశాల దారి**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దూరాజ్ పల్లి నుండి గరిడేపల్లి వెళ్లే రహదారి దగ్గర, మోడల్ స్కూల్ పక్కన,గుట్టపైన
యధేచ్ఛగా అక్రమ తవ్వకాలు
మట్టిదందా నడుస్తుంది. పక్కనే పాఠశాల, భారీ శబ్దలతో మట్టి దందా నడుస్తున్నడంతో పాఠశాల విద్యార్థుల కు ఇబ్బందికరంగా మారుతుంది. కొద్దిరోజులుగా మట్టి దందా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం.
జిల్లా ఉన్నతాధికారులు మట్టి తవ్వకాలపై దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు యధేచ్ఛగా అక్రమ మట్టి తవ్వాకాలు జరుపుతున్నారు.

# పొన్కల్ లో భగత్ సింగ్ జయంతి వేడుకలు



అక్షర విజేత మామడ: శనివారం రోజు భగత్ సింగ్ జయంతి సందర్భంగా పొన్కల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

# ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి

**-మాలమహానాడు డిమాండ్**

**-తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు ప్రొపెసర్.ఎం.కోదండరాం**

**-వినతిపత్రం ఇచ్చిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్**




అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు చేవెళ్లలో జరిగిన బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, అప్పటి పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి సంక్షేమం గురించి ఎన్నికల మానిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించారని...., ఆనాటి ప్రకటనతో దళితులు గిరిజనులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి గెలిపించారని. దళిత గిరిజన అండతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ టి , ఎస్ సి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని .. సూర్యాపేట లో మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ శాసనమండలి సభ్యులు,తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం. కోదండరాం కలిసి వినతిపత్రం ఇచ్చినారు. చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ 1ఎస్సి, ఎష్టి రిజర్వేషన్స్ పెంపు జనాభా దామాషా ప్రకారం ఎస్సి రిజర్వేషన్లు 15% నుండి 18%, ఎస్టీ రిజర్వేషన్లు 6% నుండి 12% శాతం వరకు పెంచాలి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం ప్రతి నిరుపేద దళితునికి 15 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం.ప్రత్యేక రిజర్వేషన్లు ప్రభుత్వ ప్రోక్యూర్ మెంట్, అన్ని కాంట్రాక్టు లలో , ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, మరియు ప్రైవేట్ విద్యాసంస్థలలో, ప్రైవేటు కంపెనీలలో రిజర్వేషన్లు కల్పన. ఇందిరమ్మ పక్క ఇళ్ల పథకం ఇల్లు లేని ప్రతి ఎస్సీ ఎస్టీ ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు వర్తింపు.

అసైన్డ్ భూముల పునరుద్ధరణ సమాన హక్కులు గత ప్రభుత్వం గుంజుకున్నా ఎస్సీ, ఎస్టీ అసైన్డ్ భూములను తిరిగి అసైన్లకే హక్కులు పునరుద్ధరణ. కోదండరాం సార్ కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోయిల అఖిల్, దాసరి దేవయ్య,మాల మహానాడు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఏడిండ్ల అశోక్, మాలమహానాడు ఉద్యోగుల సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏడ్ల ముక్కంటి, కాశీమళ్ళ వెంకట నర్సయ్య, గాజుల నర్సయ్య, పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన కలెక్టర్ అభిలాష అభినవ్.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 'వరల్డ్ విజన్ ఇండియా' ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రాఘవేంద్ర పబ్లికేషన్స్ పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరల్డ్ విజన్ ఇండియా ఎన్జీవో సంస్థ అందజేసిన స్టడీ మెటీరియల్ విద్యార్థులు బోర్డు పరీక్షలకు సిద్ధం కావడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. లక్ష్మణచందా మండలంలోని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 364 మంది పదవ తరగతి విద్యార్థులకు సరిపడినన్ని పుస్తకాలు ఏరియా డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా అందించినట్లు తెలిపారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేసిన వరల్డ్ విజన్ ఇండియా ఎన్జీవో సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు మరిన్ని ఎన్జీవో సంస్థలు ముందుకు రావాలని సూచించారు. విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ వినియోగించుకొని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రవీందర్ రెడ్డి, ఎన్జీవో ప్రోగ్రాం అధికారి వై.బ్రహ్మన్న, ఎన్జీవో ప్రతినిధులు అంబేద్కర్, హంగమన్న, ఎస్ ఆర్ పబ్లికేషన్స్ ప్రతినిధి సాయినాథ్, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హరిహర కలభవన్లో తెలంగాణ ఉద్యమకారుల వారోత్సవాలు.




అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి. సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ వార్షికోత్సవ మరియు ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంనకు హాజరైన ట్రాన్స్పోర్ట్ అండ్ బీసీ వెల్ఫేర్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఎంఎల్సి. ఉద్యమ నేత కోదండరాం విమలక్క,వెన్నల, బిజెపి నాయకులు కపిలవాయి దిలీప్ కుమార్ లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డా.చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తాను కూడా ఉద్యమకారున్ని అని, మీతో కలిసి నేను కూడా సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి మ్యానిఫెస్టోలో పొందపరచిన ఉద్యమకారుల అన్ని హామీలను ఒక సంవత్సరంలో గా నెరవేర్చేల కృషి చేస్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నుండి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొట్టే శేఖర్ ,జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్, ఉద్యమ రచయిత జాదవ్ పుండలిక్ రావు, ముధోల్ నియోజకవర్గం టీఎన్జీవో మాజీ అధ్యక్షులు వి నాగారావు, కే రామచంద్రరావు ,తెలంగాణ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు కొత్తూరు శంకర్, ఉద్యమకారుల ఫోరం కుబీర్ మండలాధ్యక్షుడు పుప్పాల పిరాజి, గడ్డం మహేందర్ గౌడ్ సునారి, వడ్నపు దత్తాత్రి రైస్ ఎన్జీవో , రావులశంకర్,నవీన్, సుదర్శన్ .ముధోల్ మండలం విట్టొలి కి చెందిన పొట్టలోళ్ల రాములు.సాయినాథ్.పండరి. చిన్న గంగాధర్.నారాయణ.గంగారాం,తదితరులకు ఆత్మీయ సన్మానం చేశారు.

# బదిలీ పొందిన వారిని వెంటనే రిలీవ్ చేయాలి

**-సర్దుబాటు జీవోను సవరించాలి - యు.ఎస్ .పి.సి డిమాండ్.**

**-అదనపు కలెక్టరు ద్వార ప్రభుత్వానికి మెమొరాండం సమర్పణ.**



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి ఉపాధ్యాయుల హేతుబద్దీకరణ ఉత్తర్వులను సవరణ చేయాలని బదిలీలు పదోన్నతుల్లో అన్యాయం జరిగిన వారి అప్పీల్లను ను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్పిసి ఆధ్వర్యంలో నేడు సూర్యాపేట అదనపు జిల్లా కలెక్టర్ మెమొరాండం సమర్పించడం జరిగింది. జీవో ఎంఎస్ నెంబర్ 25 ను గతంలో ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించడం వలన నిలుపుదల చేసి, ప్రస్తుతం సర్దుబాటు పేరుతో సవరణ చేయకుండా తిరిగి అదే జీవోని అమలుపరచడం సమంజసం కాదు .
జీవో నెంబర్ 25 ను సవరించిన తర్వాతనే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి. బదిలీ కాబడి రిలీవ్ చేయని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి నూతన పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా సర్దుబాటు చేయాలి. బదిలీలు పదోన్నతుల అప్పీల్లను సానుకూలంగా పరిష్కరించాలి. బోధనేతర పనులు, పాఠశాలల పర్యవేక్షణ నిమిత్తం ప్రతి ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి.. ఆంగ్లము మరియు తెలుగు మీడియం ఉన్న పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయులను ఆ యా మీడియాలకు వేరువేరుగా పూర్తిస్థాయి ఉపాధ్యాయులు ఉండేలా చూడాలి. ఈ కార్యక్రమంలో యు ఎస్ పి సి నాయకులు రేపాక లింగయ్య, జే. యాకయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు,సుభాని, జి వెంకటేశ్వర్లు, శంకర్ ,జ్ఞాన సుందర్, సైదా నాయక్, కృష్ణమూర్తి, మన్నూరు నాగన్న, సిహెచ్ యాదగిరి, సిహెచ్ వెంకటయ్య, ఎం.డి సాహెబ్ అలీ, అంగోత్ రాంసింగ్, పాల్వాయి బిక్షం ,కొరివి మధు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో వర్గ పోరు

### -అరికట్టలేకపోతున్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి



అక్షర విజేత : వరంగల్ బ్యూరో పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలంలోనీ వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలలో అనారోగ్య రీత్యా వైద్యం చేయించుకున్న కుటుంబాలను, చనిపోయిన కుటుంబాలను శనివారం రోజున పరామర్శించడానికి మండల వ్యాప్తంగా సుడిగాలి పర్యటనకు వచ్చిన ఇంచార్జ్ ఎదుట , వర్గపోరుకు దారితీసింది.ఒక వర్గం మండల నాయకుడు మధ్యాహ్న సమయంలో భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఆ కార్యక్రమంలో ఒక వర్గం వారు వ్యతిరేకించి ఆహ్వానానికి వెళ్లకుండ ఉండడంతో...పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పర్యటన ముగించుకొని వెళ్లడంతో మండలంలోని వివిధ గ్రామాల్లోని నాయకులు ఈ వర్గపోరు రానున్న రోజుల్లో రాజకీయంగా ఏ రకంగా రంగు మారుతుందోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇంకో రెండు మాసాల్లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో వీటి ప్రభావం కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులే గ్రామాలలో చర్చించుకోవడం కొసమెరుపు...ఈరోజు జరిగిన సంఘటనలో అందర్నీ కలుపుకొని వెళ్లాల్సిన నాయకురాలు ఒక వర్గం వారు వ్యతిరేకించి వెళ్లిన...అందర్నీ సమన్వయం చేసి కలిసే విధంగా చేయడంలో విఫలం చెందుతుందని ఆరోపణలు....ఈ సంఘటనే దానికి ఉదాహరణ అని మండలంలోని చిన్న స్థాయి కార్యకర్తలు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుసగుసలాడుతూ చెవులు కొరుకుతున్నారు....ఆఖరి వరకు ఈ రాజకీయ వర్గ పోరు ఎటు వెళ్లి ఎవరిని నష్టం చేస్తుందో చూడాల్సిన పరిస్థితి ఉందని కార్యకర్తలు మనోవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బేటి బచావో బేటి పడావో ఎంపీడీవో టి లింబాద్రి.

### -నాన్నకు ప్రేమతో. టి హర్షిత. ఏ ఈ ఓ. కుంటాల



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి కుంటాల మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా టి లింబాద్రి విధులు నిర్వహిస్తున్నారు. వివరల్లోకి వెళితే టీ లింబాద్రి సతీమణి. టి పద్మ. దంపతులకు ముగ్గురు కూతుళ్లు పెద్దమ్మాయి టి లిఖిత. విప్రో కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్. ద్వితీయ అమ్మాయి టి ప్రణీత. ఎమ్మెస్ చేసి అమెరికాలో ఉద్యోగం చేస్తుంది. చిన్నమ్మాయి టి హర్షిత. వ్యవసాయ శాఖలో జనవరి 2017 లో ప్రభుత్వ ఉద్యోగం సాదించుకొని మొదటగా నిర్మల్ మండలంలోని చిట్యాల గ్రామంలో ఏ ఈ ఓ. గా బాధ్యతలు స్వీకరించి పనిచేశారు. ఆ తర్వాత కుంటల మండలంలో బదిలీపై టి హర్షిత వచ్చారు.కుంటాల మండలంలో ఎంపీడీవో గా టీ లింబాద్రి సోన్ మండలం నుండి బదిలీ పై వచ్చి పని చేస్తున్నారు. శుక్రవారం రోజు ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా కుంటాల మండల ఎంపీడీవో టీ లింబాద్రి సిబ్బందితో ఆకస్మిక తన తనిఖీలు భాగంగా అంబకంటి గ్రామపంచాయతీ చేరుకున్నారు. అక్కడే టి హర్షిత. ఏ ఈ ఓ. రైతులకు రుణమాఫీ పై అవగాహన ఇస్తుండగా ఒకటే కార్యాలయంలో పక్క పక్క కూర్చున్న తండ్రి కూతుళ్లను చూసిన గ్రామ ప్రజలు సంతోషించారు. అక్కడే ఉన్న ఎంపీఓ ఎంఏ రహీం. పంచాయతీ కార్యదర్శి హరీష్.కలిసి ఎంపీడీవో . ఏ ఈ ఓ కు అభినందనలు తెలిపారు.

లిభారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పది సంవత్సరాల నుండి బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో భారతదేశ పౌరులకు ఒక సందేశం ఇస్తూ వస్తున్నారు. ఆ సందేశాన్ని ఉద్దేశంగా తీసుకొని కన్న కూతుళ్లకు ప్రేమ అప్యాయయంతో చదువుతో పాటు మంచి సంస్కారాన్ని ఇస్తూ. పై చదువులకు సహకరించినందుకు కూతుళ్లు నాన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

సమాజంలో ప్రతి కుటుంబంలో ఆడబిడ్డ మగ బిడ్డ మీద గౌరవం ఉంటుందని తెలుసు అలాగే నాన్న పై ప్రేమతో మేము ఉన్నామని కూతుళ్లు పై చదువుల్లో సత్తా చాటి. దేశంతో సహా విదేశాల్లో కూడా నాన్న పేరు నిలబెట్టారు. దీనికి ఉదాహరణ తీసుకొని సమాజంలో ప్రతి ఆడబిడ్డలు మంచి చదువుతో సహా అన్ని రంగాల్లో ముందుండి అమ్మానాన్న కు కష్టసుఖాల్లో ఉంటూ మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని ఎంపీడీవో టి లింబాద్రి అన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు హర్షణీయం

### -జిల్లా ప్రదాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి లయన్స్ క్లబ్ సేవలు హర్షణీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్దన్ రెడ్డి అన్నారు. శనివారం నాడు జిల్లా కోర్టు నందు లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్, లయన్స్ క్లబ్ రీజనల్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాతలు పోతు రమేష్, మొరిశెట్టి లక్షాది సహకారంతో జిల్లా కోర్టు నందు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కోర్టు నందు లోక్ అదాలత్ నిర్వహించిన సందర్భంగా పెద్దసంఖ్యలో వచ్చిన కక్షిదారులకు అన్నదానం చేయడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీవాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రశాంతి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల సుదర్శన్ రెడ్డి, సెక్రటరీ డప్పు మల్లయ్య, అడ్వకేట్ ఫరీద్ బాయ్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, పెండెం చంద్రశేఖర్, తెరటపల్లి సతీష్, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, పలువురు న్యావాదులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై చోద్యం చూస్తున్న కేంద్ర ప్రభుత్వం

### -బీసీ సంఘం జిల్లా నాయకులు ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



అక్షర విజేత నర్సంపేట/ బీసీ రిజర్వేషన్లపై న్యాయ సమస్యలను పరిష్కరించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తోందని శనివారం జరిగిన బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమకు అవసరమైన అంశాల కోసం భారత రాజ్యాంగాన్ని సవరించడానికి సిద్ధంగా ఉంటుంది కానీ బీసీల అవసరం కోసం మాత్రం ఎప్పుడు సిద్ధంగా ఉండదు అని ప్రశ్నించారు. బీసీ లు సామాజికంగా, విద్యాపరంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప ఎటువంటి పరిష్కారం దిశగా చూసిన దాఖలాలు కనపడటం లేదని విమర్శించారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 15 (4 ), 15 (5 ), 16 (4) ప్రకారం బీసీ కులాలను సామాజికంగా విద్యాపరంగా వెనకబడిన తరగతులుగా గుర్తించారే కానీ వెనుకబడిన తరగతులకు ఎటువంటి సరైన న్యాయం జరుగుతుందా అనే విషయాన్ని ప్రభుత్వాలు పెద్ద మనసుతో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీనివాస్ సూచించారు. 2019లో మోడీ ప్రధాని అయిన తర్వాత ఆధిపత్య కులాల కోసం ఈడబ్ల్యూఎస్ అమల్లోకి తీసుకొచ్చి 10 శాతం రిజర్వేషన్లు కల్పించారు కదా నేను కూడా బీసీనే కదా అని మోడీ అనుకుంటే బీసీలకు న్యాయం చేయలేరా అని ద్యాగల శ్రీనివాస్ ప్రశ్నించారు. మోడీ మాత్రం తాను బీసీనని చెప్పుకుంటున్నాడు తప్ప బీసీలకు అండగా నిలబడడానికి ముందుకు రాకపోవడం బీసీ లను వెన్నుపోటు పొడవడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 90 శాతం సంపదకు యజమానులుగా కొనసాగుతున్న ఆదిపత్య కులాలకు రిజర్వేషన్లు కల్పించిన బిజెపి ప్రభుత్వం బీసీల కోసం మాత్రం అడ్డపుల్ల వేస్తూనే ఉందని మోడీ నిజంగా బీసీ అయితే బీసీల సంక్షేమానికి శ్రీకారం చుట్టాలని లేదంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ రాజకీయ భవితవ్యాన్ని బీసీలు ఎండగట్టక తప్పదని ద్యాగల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్, చెన్నూరి రవి, మరుపల వీరస్వామి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్ కొలిపాక సుధాకర్, సంకటి మల్లయ్య, నెక్కొండ మండల నాయకులు మర్రి క్రాంతి కుమార్, కలకొండ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లి మండల కేంద్రంలో కార్డెన్ సర్చ్



అక్షరవిజేత,రఘునాథపల్లి : వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు స్టేషన్ఘన్పూర్ ఏసిపి బీమ్ శర్మ నేతృత్వంలో రఘునాథపల్లి మండల కేంద్రంలో శనివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషనఘన్పూర్ ఎసిపి భీమ్ శర్మ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపే వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలని, బస్టాండ్ వద్ద సాయంత్రం వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లోని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, దొంగలపట్ల అపరిచిత వ్యక్తులపట్ల అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని, వెంటనే 100కు డయల్చేసి సమాచారం అందించాలన్నారు. గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నిర్మూలించాలని ఆయన తెలిపారు. ఎవరైనా సైబర్నేరాలకు గురైతే సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో రఘునాథ్ పల్లి, స్టేషనఘన్పూర్ సీఐ లు ఎడవల్లి శ్రీనివాసరెడ్డి,వేణు, ఎస్ ఐ లు నరేష్, శ్రవణ్,పోలీస్ సిబ్బంది ఏ ఎస్ ఐ రాజమౌళి, హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ నాసర్, మాధవరావ్,కానిస్టేబుల్లు యుగంధర్, వీరేందర్, రాజు కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల నిర్మూలన ఉద్యమాలను నిర్మిద్దాం




అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ కార్యదర్శి.

సత్యశోధక్ సమాజ్ ఉద్యమ స్ఫూర్తితో కుల నిర్మూలన ఉద్యమాలను కొనసాగిద్దామని సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈరోజు సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ లో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ పాల్గొని మాట్లాడుతూ 152 సంవత్సరాల క్రితం మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్య శోదక్ సమాజ్ ఆనాడు భారతదేశంలో పెను విప్లవాలకు నాంది పలికింది అన్నారు. హైందవ బ్రాహ్మణులు అగ్రవర్ణం,అగ్రకులం పేరుతో దళితులను,శూద్రులను, మహిళలను విపరీతంగా దోపిడీ చేస్తుంటే చూసి చలించి, సత్యశోధకు సమాజ్ అనేటువంటి సంస్థను స్థాపించి పీడితులకు తాడితులకు హక్కులు సాధించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడినారు. భారతదేశంలోని హైందవ వర్గం కులం పేరుతో,మతం పేరుతో మనుషుల్ని దోపిడీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలు నిర్వహించాడని కొనియాడినారు. ఆనాటి అగ్రవర్ణం ఆయనపై,ఆయన సంస్థపై ఎన్నో రకాలుగా దాడులు చేసిన వెనకడుగు వేయని దీశాలి అన్నారు. ఆనాడు ఆయన ఏ ఆశయం కోసం అయితే పోరాడినాడో ఆ ఆశయాలు నేటికీ నెరవేరలేదని, ఆ లక్ష్య సాధనలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ముందు బాగానే ఉంటుందని తెలియజేశారు.కులం, మతం, దోపిడీ లేని సమ సమాజ స్థాపన కోసం సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక,పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, పిడమర్తి లింగయ్య,వీరబాబు, జయమ్మ,సంతోషి మాత,పద్మ, సురేష్, ముత్తయ్య, విజయ్, జానయ్య, సైదులు, నర్సయ్య, ఎల్లమ్మ,కల్పన,చిట్టి, కరింబీ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ల్యాండ్,అట్రాసిటీ కేసుల సమీక్ష సమావేశం...

**-ఎస్సీ, ఎస్టీల చట్టాలపై అవగాహన కల్పించాలి.. అట్రాసిటీ కేసుల -పరిహారం నిబంధనల ప్రకారం సకాలంలో అందించాలి...**

**-ఎస్సీ, ఎస్టీ పెండిగ్ కేసులు సమస్యలు పరిష్కరించాలి...**

**-ఎస్సీ, ఎస్టీల పై దాడులు అరికట్టాలి...భక్కి వెంకటయ్య ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్...**



అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి: మెదక్ జిల్లా మనోహర బాద్ మండలం గౌతోజీ గుడలో బాధితులను పరామర్శించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల చట్టాలపై అవగాహన కల్పించాలని, ఎస్సీ,ఎస్టీ ల పెండింగ్ కేసుల పరిష్కరించాలని ,ఎస్సీ, ఎస్టీ లపై దాడులు అరికట్టలని, బాధితులకు నష్ట పరిహారం త్వరిత గతిన అందించాలని,ప్రతి నెలలో పౌర హక్కుల దినోత్సవం జరుపాలని,మెదక్ పట్టణం లో ఎస్సీ, ఎస్టీ దుకాణ సముదాయాలపై దృష్టి సారించాలన్నారు.మెదక్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి పున:ప్రతిష్టించాలన్నారు. అంబేద్కర్ విగ్రహాల దాడులను సహించేది లేదన్నారు. గౌతోజీగుడ లో జరిగిన సంఘటనలో నిందితులను అరెస్టు చేయాలని, అక్కడ సహపంక్తి భోజనం ఏర్పాటు చేయాలన్నారు.అనంతరం మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎస్సీ ఎస్టీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాలను పగడ్బందీగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగ తరఫున విశేష కృషి చేస్తున్నట్లు ఇందుకుగాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి తద్వారా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమావేశం లో ప్రజలనుంచి వినతులు, దళిత సంఘాల సభ్యులు పలు అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అన్ని సమస్యలను వారం లో పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లాకమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ లక్ష్మీనారాయణ శంకర్ జిల్లా అదికారులు, ఆర్డీవోలు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘం నాయకులు తదితరులు,పాల్గొన్నారు.

# బాధితురాలికి సి.ఎం.సహాయనిధి నుంచి రూ.ఒకలక్షా 15వేలు



అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:స్థానిక పుత్సల వీధికి చెందిన కొల్లి పార్వతి ఇటీవల ప్రమాదానికి గురై తన రెండు కాళ్ళు విరిగిపోవడం వలన స్థానికులు, బంధువుల సహాయంతో శస్త్రచికిత్స చేసుకోవడం జరిగింది.పేద కుటుంబానికి చెందిన వీరి తరపున స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా, ముఖ్యమంత్రి రూ.1,15,000/- లను "ముఖ్యమంత్రి సహాయనిధి" నుండి మంజూరు చేస్తూ చెక్కును పంపించడం జరిగింది. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తరువాత విజయనగరానికి సంబంధించి మొదటసారిగా వచ్చిన సదరు చెక్కును శనివారం విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుబాధితురాలు కొల్లి పార్వతికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, అటు వరద బాధితులకు ఎన్నడూ లేనివిధంగా నష్టపరిహారం అందించడమే కాకుండా, బాధ్యత కలిగిన ప్రభుత్వంగా ఆరోగ్య పరిస్థితుల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదవారిని "ముఖ్యమంత్రి సహాయ నిధి" ద్వారా ఆదుకోవడం వారి పరిపాలనా సమర్థతకు, సహృదయతకు నిదర్శనం అని అన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి.

**-ఏఐఎస్ఎఫ్.ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు.**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని కోరారు ఏఐఎస్ఎఫ్.డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్.విప్లవవీరుడు భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహంలో శనివారం ఏఐఎస్ఎఫ్.షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు విజయ చారి,డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్.డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ,,భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు.భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్.విద్యార్థులు ప్రకాష్,హర్షిత,నందిని, శ్రావణి,పద్మ,పూజ, తదితరులు పాల్గొన్నారు...

# మహాలక్ష్మి పథకం 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ పత్రాల పంపిణీ

**– నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్**



అక్షర విజేత నర్సంపేట/ నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలలో మహాలక్ష్మి పథకంలో 500 రూపాయలకు గ్యాస్ అందిస్తామని చెప్పిన విధంగా ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సారధ్యంలో రాజకీయాలకి అతీతంగ ప్రతి ఇంటికి ఇందిరమ్మ సంక్షేమ పథకాలు అందుతాయి అందులో భాగంగా నారక్క పేట గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో నారక్క పేట గ్రామానికి 534 మందికి లబ్ధిదారులకు 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ మంజూరు పత్రాలను నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనా అశోక్ లబ్ధిదారులకు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలు నాయక్ నారక్క పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి మాజీ ఉప సర్పంచ్ వడ్లూరి రమేష్ గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు ఆడిచర్ల శ్రీనివాస్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోడూరు రాయసబ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలయోగేశ్వర్ఉపాధ్యక్షులు ఆడుప రాజు కార్యదర్శి దండెం రాజేష్ కోశాధికారి వడ్లూరి నాగేంద్రబాబు ఓరుగల్లు మహిళా సమైక్య గ్రామ అధ్యక్షురాలు కుసుంబ ప్రవళిక మాజీ గ్రామ అధ్యక్షులు కొలిపాక పైడి నాయకులు వైదుగుల రాజిరెడ్డి అడప సాంబమూర్తి వడ్లూరి రాజేష్ కోడూరు రాజశేఖర్ బొడిగె సుమన్ శ్రీపతి కుమారస్వామి మురారి లింగమూర్తి గజ్జి బాబు కుసుంబా బాబురావు ముక్కస ఆదిరెడ్డి గ్రామ మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# బాధితురాలికి సి.ఎం.సహాయనిధి నుంచి రూ.ఒకలక్షా 15వేలు



అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:స్థానిక పుత్సల వీధికి చెందిన కొల్లి పార్వతి ఇటీవల ప్రమాదానికి గురై తన రెండు కాళ్ళు విరిగిపోవడం వలన స్థానికులు, బంధువుల సహాయంతో శస్త్రచికిత్స చేసుకోవడం జరిగింది.పేద కుటుంబానికి చెందిన వీరి తరపున స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా, ముఖ్యమంత్రి రూ.1,15,000/- లను "ముఖ్యమంత్రి సహాయనిధి" నుండి మంజూరు చేస్తూ చెక్కును పంపించడం జరిగింది. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తరువాత విజయనగరానికి సంబంధించి మొదటసారిగా వచ్చిన సదరు చెక్కును శనివారం విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుబాధితురాలు కొల్లి పార్వతికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, అటు వరద బాధితులకు ఎన్నడూ లేనివిధంగా నష్టపరిహారం అందించడమే కాకుండా, బాధ్యత కలిగిన ప్రభుత్వంగా ఆరోగ్య పరిస్థితుల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదవారిని "ముఖ్యమంత్రి సహాయ నిధి" ద్వారా ఆదుకోవడం వారి పరిపాలనా సమర్థతకు, సహృదయతకు నిదర్శనం అని అన్నారు.

# మహిళా అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**-టైలరింగ్,బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల అందజేత**

**-హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: మహిళా అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,మహిళలకు ఆర్థిక పురోగతి సాధించే విధంగా తన వంతు సహకారం అందిస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.చిలుకూరు మహిళా ప్రాంగణం వారి ఆధ్వర్యంలో షాద్ నగర్ మహిళలకు గత మూడు నెలలుగా టైలరింగ్,బ్యూటీషియన్ కోర్సులలో ఆలియా సుల్తానా బేగం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించి వారికి సర్టిఫికెట్ల ప్రధానోత్సవం చేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉమెన్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,టీజీ డబ్ల్యూ సిడి.సి మేనేజర్ విజయశ్రీ,చిలుకూరు మేనేజర్ శైల కుమారి హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక పురోగతి సాధించే విధంగా స్వయం ఉపాధి రంగంలో అవకాశాలు వెతుక్కుంటూ ఇలాంటి గొప్ప అవకాశాలను సద్వినియోగం చేసుకున్న తీరు బాగుందని కితబిచ్చారు.మహిళలు ఆర్థిక పరిపుష్టి కలిగితేనే సమాజం బాగుపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది సబియా సుల్తానా ఈ కార్యక్రమంలో శిక్షణ పొందినమహిళలు పాల్గొనడం జరిగింది...

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**-విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్**



అక్షర విజేత నర్సంపేట/ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసి లో జన గనణ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు – రౌండ్ టేబుల్ సమావేశం నర్సంపేట పట్టణంలోని స్థానిక ఆచార్య కళాశాలలో 26 సెప్టెంబరు 2024న తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి అనంతరం కామారెడ్డి కాంగ్రెస్ డిక్లరేషన్ లో భాగంగా, కాంగ్రెస్ వాగ్దానం చేసిన కుల జనగణ చేపట్టే తెలంగాణలో బీసీల జనాభా శాతం ఆధారంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు గతంలో మాదిరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు సోల్తి సారయ్య అధ్యక్షత వహించగా, నరేందర్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ హాజరు కాగా,సోషల్ థింకర్స్ ఫోర్ నాయకులు పెండెం భాస్కర్, జీజుల సాగర్, రఘుపతి సార్ ,సాంబారాతి మల్లేశం, సంఘాల శ్రీవకృష్ణ , బీసీ సంఘాల నుంచి గిరిగాని శ్రీనివాస్,రాజు యాదవ్,రాంబాబు ,ముద్దంగుల సంపత్ మచ్చిక రాజు శీలం వీరన్న ,ఆబోదు రాజ ,మధు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com